# ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు ఫైర్?

మొదటి పేజి తరువాయి

కమిషన్ విఫలం కావడంపై సుప్రీం కోర్టు తీవ్ర స్థాయిలో మండిపడింది. గాలి నాణ్యత పర్యవేక్షణ, వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను కాల్చడం విషయంలో.. ఎలాంటి కమిటీలు ఏర్పాటు చేయలేదని, గతంలో కమిషన్ చెప్పినవన్నీ గాల్లో మాటలుగా కనిపిస్తున్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణకు మరింత చురుగ్గా వ్యవహరించాల్సిన అవసరం కమిషన్‌కు ఉందని సూచించింది. "పంట వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కనీసం ఒక్క కమిటీ కూడా వేయలేదు. ప్రతి ఏటా ఈ సమస్యను చూస్తుంటే సీఏక్యూఎం చట్టం అమలు కావడం లేదని తెలుస్తోంది. కమిటీలు ఏర్పాటు చేశారా? చట్ట ప్రకారం ఏం చర్యలు తీసుకున్నారో కనీసం ఒక్కటైనా చూపించండి. ఢిల్లీ ఎన్‌సీఆర్ రాష్ట్రాలకు గతంలో చెప్పినవన్నీ గాల్లో మాటలుగానే మిగిలినట్లు కనిపిస్తోంది" అని సీఏక్యూఎంను సుప్రీం ధర్మాసనం నిలదీసింది.

# ప్రధాని మోడీతో తమిళనాడు సీఎం భేటీ

మొదటి పేజి తరువాయి

'సమగ్ర శిక్షా స్కీమ్' కింద కేంద్ర నిధులు విడుదల చేయాలని, 50:50 ఈక్విటీ షేర్ కింద చెన్నై మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేజ్-2కు అనుమతి ఇవ్వాలని ప్రధానిని ఆయన కోరారు. భారత మత్స్యకారులకు సంప్రదాయంగా ఉన్న చేపలవేట హక్కును పరిరక్షించాలన్నారు. సముద్ర జలాల్లో పట్టుకున్న తమిళ మత్స్యకారులను, వారి పడవలను త్వరితగతిని విడిపించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధానిని కోరారు. ఈ మేరకు ఒక విజ్ఞాపన పత్రాన్ని ప్రధానికి స్టాలిన్ అందజేశారు. సుమారు 45 నిమిషాలపాటు వారు భేటీ అయ్యారు. ప్రధానితో భేటీ అనంతరం స్టాలిన్ మీడియాతో మాట్లాడారు. ఒక ముఖ్యమంత్రిగా తాను ప్రధానికి మూడు వినతులు చేశానని, తన వినతులను ఆయన ఆలకించారని చెప్పారు. చెన్నై మెట్రోను ఏవిధంగా అయితే కేంద్రం, రాష్ట్రం కలిసి అమలు చేశాయో అదేవిధంగా రెండో విడత కూడా అమలు చేయాలని తాము కోరుకుంటున్నామని ప్రధాని చెప్పారు. 2021-22 బడ్జెట్లో చెన్నై రైల్ ఫేస్-2 ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తామని ఆర్థిక మంత్రి సీతారామన్ ప్రకటించారని, 2022లో కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపిందని అన్నారు.

# తిరుమలకు వెళ్లేవారు ఆ నిబంధనలు పాటించాల్సిందే: సీఎం చంద్రబాబు...

మొదటి పేజి తరువాయి

తిరుమల శ్రీవారి ఆలయం కోట్ల మంది హిందువులకు అతిపెద్ద పుణ్యక్షేత్రం. ఈ దివ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండడం మనందరి అదృష్టం. ఏడుకొండలవాడి పవిత్రతను కాపాడేందుకు, భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు మా ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతీ భక్తుడూ అత్యంత నియమనిష్ఠలతో, శ్రద్ధాసక్తులతో స్వామివారిని కొలుస్తారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉంది. స్వామివారి సన్నిధికి వెళ్లే వారు ఆలయ నియమాలు, ఆగమశాస్త్ర ఆచారాలు, టీటీడీ నిబంధనలు తప్పకుండా పాటించాలని కోరుతున్నా. భక్తుల మనోభావాలకు, ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. ఓం నమో శ్రీ వెంకటేశాయ నమః" అంటూ ట్వీట్ చేశారు.

# తిరుమల పర్యటన రద్దు చేసుకున్న జగన్

మొదటి పేజి తరువాయి

జగన్ రాకను అందరూ వ్యతిరేకిస్తున్న వేళ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని విశ్వసనీయంగా తెలిసింది. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ తిరుమల పర్యటన రాష్ట్ర వ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది. జగన్ తిరుమలకు రావొద్దంటూ హిందూ సంఘాలు, కూటమి నేతలు పట్టుబడుతున్నారు. జగన్ తిరుమలకు వస్తే కచ్చితంగా అడ్డుకుని తీరుతామని స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో జగన్ పర్యటన రద్దు కావడం హాట్ టాపిక్‌గా మారింది. జగన్ డిక్లరేషన్ ఇస్తేనే గుడిలోకి అడుగుపెట్టాలని హిందూ సంఘాలు సహా, కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు..

# డిక్లరేషన్‌పై మీడియా ప్రశ్న.. షర్మిల సమాధానం

మొదటి పేజి తరువాయి

విజయవాడ, సెప్టెంబర్ 27: మాజీ ముఖ్యమంత్రి జగన్ తిరుమల పర్యటన, డిక్లరేషన్ అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై ఏపీసీసీ చీఫ్ షర్మిల స్పందించారు. తిరుమలలో జగన్ డిక్లరేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉందా అని షర్మిలను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన రూల్ అందరికీ వర్తిస్తుందని సమాధానమిచ్చారు. "రూల్స్ అప్లైడ్ ఫర్ ఆల్ పీపుల్" అని ఏపీసీసీ చీఫ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ పశ్చాత్తాప దీక్ష , మాజీ సీఎం జగన్ ప్రక్షాళన దీక్షలు చేస్తున్నారని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఒకరిపై పోటీ పడి నీచ మైన మత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ సర్కారు తిరుమల లడ్డూను కల్తీ చేసిందని ఆరోపించారు. వైసీపీ హయాంలో మార్కెట్ కంటే తక్కువకే జగన్ సర్కారు నెయ్యి కొనుగోలు చేసిందన్నారు. లడ్డూలకు వాడే నెయ్యిలో జంతు కొవ్వులు ఉన్నాయని ల్యాబ్‌లోనూ నిర్ధారించారని తెలిపారు. నెయ్యి కల్తీ జరిగిందనే విషయం చంద్రబాబుకు తెలుసని.. సాక్ష్యాలు, రిపోర్టులు ఉన్నా చంద్రబాబు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

# కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై.. కేసు నమోదు చేసిన లోకాయుక్త

మొదటి పేజి తరువాయి

బెంగళూరు: కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై ఆ రాష్ట్ర అవినీతి నిరోధక సంఘమైన లోకాయుక్త కేసు నమోదు చేసింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూకేటాయింపుల కుంభకోణంలో సిద్ధరామయ్యను ఏ1 నిందితుడిగా, ఆయన భార్య పార్వతిని ఏ2గా, బావమరిది మల్లికార్జున్ స్వామిని ఏ3గా, భూమి అమ్మిన దేవరాజ్‌ను ఏ4గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. కోట్ల విలువైన భూమిని దేవరాజ్ నుంచి మల్లికార్జున్ స్వామి కొనుగోలు చేశాడు. ఆ భూమిని అక్క పార్వతికి గిఫ్ట్‌గా ఇచ్చాడు. కాగా, మైసూరు అభివృద్ధి సంస్థ పార్వతి నుంచి 3.16 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నది. ఎక్కువ విలువైన ప్లాట్లను పరిహారంగా ఆమెకు ఇచ్చింది. అయితే చట్టవిరుద్ధమైన భూ పరిహార ఒప్పందం వల్ల సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య సుమారు రూ.4,000 కోట్ల మేర లబ్ది పొందినట్లు ప్రతిపక్ష బీజేపీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఆగస్టులో అనుమతి ఇచ్చారు. సెప్టెంబర్ ఆరంభంలో గవర్నర్ అనుమతిని కర్ణాటక హైకోర్టు సమర్థించింది. మరోవైపు ఆర్టీఐ కార్యకర్త స్నేహమయి కృష్ణ దాఖలు చేసిన ఫిర్యాదుపై మైసూరులోని లోకాయుక్త స్పందించింది. ఈ భూ స్కామ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య, బావమరిదితో పాటు మరో వ్యక్తిపై లోకాయుక్త పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు.

# చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం : సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సీఎం వివరించారు. హైకోర్టు భవనాన్ని కూడా రక్షించాల్సిన అవసరముందని సీఎం అన్నారు. రాజేంద్రనగర్‌లో హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం 100 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు.

# ఏపీలో వరద బాధితులకు రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళం

మొదటి పేజి తరువాయి



తన వంతుగా సీఎం సహాయ నిధికి రూ.20 కోట్ల సాయాన్ని అందజేసింది. ఈ మేరకు రిలయన్స్ సంస్థ ప్రతినిధులు పీఎంఎస్ ప్రసాద్, పీవీఎల్ మాధవరావు సీఎం చంద్రబాబును కలిసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విపత్తు నుంచి వరద బాధితులను ఆదుకోవడంలో వారు అందించిన సహకారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రిలయన్స్ ప్రతినిధులు తనకు చెక్కు అందజేసిన ఫొటోను సీఎం తన 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. మరోవైపు, తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రిలయన్స్ ఫౌండేషన్ శుక్రవారం ఉదయం రూ.20 కోట్లు విరాళం అందజేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి చెక్కు అందజేశారు.

# భారత్‌లో మరో మంకీపాక్స్ కేసు..

మొదటి పేజి తరువాయి

ఆస్పత్రిలో చేరినట్లు ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొన్నారు. అతడి నమూనాలను పరీక్షల కోసం పంపించగా.. పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. రోగిని ఐసోలేషన్ లో ఉంచి చికిత్స అందిస్తున్నారు.

సంయుక్త మీనన్ చేతుల మీదుగా మాంగళ్య షాపింగ్ మాల్ గ్రాండ్ ఓపెనింగ్..

భారత్‌లో సెప్టెంబర్ 9న తొలి మంకీపాక్స్ కేసు నమోదైంది. కేరళ ప్రభుత్వం 18 తేదీన ఈ విషయాన్ని ధృవీకరించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) నుంచి ఇటీవల తిరిగి వచ్చిన 38 ఏళ్ల వ్యక్తికి ఈ ఇన్‌ఫెక్షన్ సోకినట్లు గుర్తించారు. మలప్పురానికి చెందిన 38 ఏళ్ల వ్యక్తి యూఏఈ నుంచి తిరిగి వచ్చిన తర్వాత పాజిటివ్‌గా తేలిందని రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. ఈ క్రమంలో.. వ్యాధికి సంబంధించిన ఏవైనా లక్షణాలను వారు గమనించినట్లయితే చికిత్స పొందాలని, ఆరోగ్య విభాగానికి తెలియజేయాలని జార్జ్ ప్రజలను కోరారు. ఎంపాక్స్ పేషెంట్‌ను ఐసోలేట్ చేసి మెడికల్ ప్రోటోకాల్ ప్రకారం చికిత్స అందిస్తున్నామని ఆరోగ్య మంత్రి జార్జ్ తెలిపారు.




హర్ష కృష్ణుడి లాంటి కళ్లు నీవి.. యువతి మాట్లాడుతున్న ఆడియో లీక్

మంకీపాక్స్ లక్షణాలు..

మంకీపాక్స్ అనేది మశూచి లాంటి వ్యాధి. ఈ వ్యాధి సోకితే జ్వరం, చలి, శరీరంలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆ తరువాత శరీరంలో ఎరుపు దద్దుర్లు మొదలవుతాయి. కొద్ది రోజుల్లోనే వాటి నుంచి చీము బయటకు వస్తుంది. ఆఫ్రికాలోని 54 దేశాల్లో 12 దేశాల్లో మంకీపాక్స్ వ్యాధి నిర్ధారణ కాగా.. కాంగోలో ఈ ఏడాది అత్యధిక కేసులు నమోదు కావడం గమనార్హం. ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (ఆఫ్రికా 2024లో మొత్తం 18,910 పైగా కేసులలో 94 శాతం లేదా 17,794 ఒక్క కాంగోలోనే నమోదయ్యాయని నివేదించింది. ప్రభుత్వం ప్రకారం.. ఈ సంవత్సరం ఈ వ్యాధి కారణంగా 541 మంది మరణించారు. అందులో 535 మరణాలు కాంగోలోనే సంభవించాయి.

# జీహెచ్‌ఎంసీ మరో సంచలన నిర్ణయం..

మొదటి పేజి తరువాయి

గ్రేటర్ హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా చేసేందుకు చర్యలు చేపట్టిన కమిషనర్.. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. బల్దియా పరిధిలో వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్‌పై నిషేధం విధించారు. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలపై వాల్ పోస్టర్లు అంటించడం, వాల్ రైటింగ్ చేయడాన్ని నిషేధిస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా ఉంచే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమ్రపాలి ప్రకటించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వాల్ పోస్టర్స్ అంటించడం, వాల్ రైటింగ్ లాంటివి చేస్తే భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేశారు.

## కఠిన నిర్ణయాలు..

హైదరాబాద్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చడమే కాకుండా.. వరదలు, ముంపు సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పటికే హైడ్రా పేరుతో నగరం పరిధిలోని చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తుండగా.. ఇప్పుడు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరుతో మూసీ పరివాహక ప్రాంతాల్లోని ఇళ్లను తొలగించే ప్రక్రియను ప్రారంభించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నిర్మించిన ఇళ్లకు నోటీసులు జారీ చేస్తున్నారు.

## వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు..

మూసీ పరివాహక నిర్వాసితులకు రూ. 15 వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు సిద్ధంగా ఉన్నాయని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ దాన కిషోర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో 14 ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించడం జరుగు తుందన్నారు. పిల్లగుడిసెల నుండి బాచుపల్లి వరకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు కేటాయించే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈ బాధ్యతలను నలుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల అప్పగించారు. రెవెన్యూ శాఖ, %వీ=ణజ% అధికారులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని దాన కిషోర్ తెలిపారు.




# జగన్ తీరు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోంది

మొదటి పేజి తరువాయి

సచివాలయంలోని మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ... ఎవరైనా సరే తిరుమల సంప్రదాయాలు పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు చెప్పారు. హిందూ సంఘాల ఆందోళనలతో పోలీస్ యాక్ట్ పెట్టారని అన్నారు. సాకులు అడ్డు పెట్టుకుని జగన్ తిరుమలకు వెళ్లడం లేదని అన్నారు. తిరుమలకు వెళ్లవద్దని జగన్‌ను ఎవరూ ఆపలేదని చెప్పారు. తిరుమల హిందువులకు పవిత్రమైన పుణ్యక్షేత్రమని తెలిపారు. పుణ్య క్షేత్రాన్ని రక్షించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గతంలో నియమాలు ఉల్లంఘించి జగన్ తిరుమలకు వెళ్లారని గుర్తుచేశారు. ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయని అన్నారు. దేవుడి వద్దకు వెళ్లే ఎవరైనా ఆ ఆచారాలను పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్‌ను తిరుమలకు వెళ్లవద్దని ఎవరూ చెప్పలేదన్నారు. ర్యాలీలు, జనసమీకరణలు చేయవద్దని మాత్రమే చెప్పామని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ తిరుమలకు వెళ్లవద్దని ఎవరైనా నోటీసులు ఇచ్చారా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. తిరుపతిలో పోలీసు యాక్ట్ 30 అమల్లో ఉందని తెలిపారు. తిరుమలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 'వేరే మతానికి చెందిన వారైతే సంప్రదాయాలను పాటించాలి. ర్యాలీలు వద్దని మాత్రమే చెప్పాం వెళ్లవద్దని చెప్పలేదు. తిరుమలలో జరిగిన అంశాల మూలంగా భక్తులు ఇప్పుడు ఆందోళనలో ఉన్నారు. ఎవరైనా నీకు నోటీసులు ఇచ్చారా ఇస్తే చూపండి. ప్రజా జీవితంలో ఉన్న మనం కొన్ని సంప్రదాయాలు పాటించాలి. దేవుని ఆచారాలు సంప్రదాయాలు కన్న వ్యక్తి గొప్పవారు కాదు. కలియుగ వైకుఠం తిరుమల హిందువులకు అతి పెద్ద పుణ్యక్షేత్రం. ప్రతి ఒక్కరూ తిరుమల వెళ్లి మొక్కులు చెల్లించుకుంటారు. అక్కడకు వెళ్లినప్పుడు నియమాలు, ఆచారాలను, ఆగమ శాస్త్రాలను పాటించాలి" అని సీఎం చంద్రబాబు తెలిపారు. "నేను తిరుమల వెళ్తాను.. ఇంతకు ముందు వెళ్లాను అంటే ఇప్పుడు కూడా చట్టాన్ని అతిక్రమిస్తారా...? లా అబైడింగ్ సిటిజన్స్ ఎవరైనా గౌరవంగా సంతకం చేసి వెళ్తారు. మతాన్ని గౌరవించడం అంటే ఒక ఆలయంలో ఉన్న సంప్రదాయాన్ని గౌరవించడం. నువ్వు బైబిల్‌ను చదువుతున్న అంటున్నావ్.. ప్రజలు అందరూ ఆలోచించాలి. నేను హిందువుగా పూజ చేస్తా. ఇతర మతాలను సామరస్యంతో చూస్తా. బైబిల్‌ను నాలుగు గోడల మధ్య కాకుండా.. బయటకు వచ్చిచదువు. పాబ్లో ఎస్కోబార్ ఎలా ప్రవర్తించారో.. జగన్ ప్రవర్తన అలాగే ఉంది" అని సీఎం చంద్రబాబు విమర్శించారు.




ఆలయాల ప్రక్షాళన..

"ఎన్‌డీడీబీ రిపోర్టు వచ్చింది. అది మేము ఇచ్చింది కాదు. ఇది జరిగింది గనుక ఈ నెల 23న శాంతి హోమం చేశారు. టీటీడీ ఈవో చెప్పలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైసీపీ హయాంలో నాసిరకం నెయ్యి వచ్చిందని చెప్పా. అప్పట్లో నియమాలు ఎందుకు మార్చారు. తిరుమలలో రూమ్‌లు, భోజనం, ప్రసాదాలు బాలేదని భక్తులు ఫిర్యాదులు, ఆందోళనలు చేయలేదా. ఇక్కడే కాదు ఏపీలోని అన్ని దేవాలయాల్లో ఇలా జరిగింది. రాష్ట్రంలోని అన్ని దేవస్థానాలను ప్రక్షాళన మేము అధికారంలోకి వచ్చాక చేస్తున్నాం. అనంతపూర్‌లో ఈశ్వర్ రెడ్డి నేనే రథాన్ని తగలబెట్టను అని చెబుతున్నారు. మీరు ఇలా చేస్తుంటే మేము సైలెంట్‌గా ఉండాలా. భక్తుల మనోభావాలను దెబ్బతీసే అధికారం మీకు ఎవ్వరూ ఇచ్చారు. మీకు సంతకం పెట్టడం ఇష్టం లేదు..అందుకే వెళ్లలేదు. ఎవరి మతానికి చెందిన దేవాలయాల్లో ఆ మతం వారినే నియమిస్తామని చెబితే దానికి పెదర్థాలు తీసి దళితులను దేవలయాల్లోకి రానివ్వరా అని మాట్లాడుతున్నారు" అని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

మతసామరస్యాన్ని కాపాడాలి

"పంది మాంసం, బంగారం, నెయ్యి రాగి అంటాడు దాన్ని కనీసం ఎందుకు ఖండించడం లేదు జగన్ సమాధానం చెప్పాలి. సెక్యులర్ దేశంలో మతసామరస్యాన్ని కాపాడాలి... తిరుమలలో డిక్లరేషన్ ఉంది దాన్ని పాటించాలి. గతంలో ముఖ్యమంత్రిగా జగన్ ఉన్నప్పుడు చట్టవ్యతిరేక కార్యక్రమం చేసి డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదు. దేవాలయంలో సంప్రదాయాలు పాటించాలి. వేంకటేశ్వర స్వామిని వ్యాపారం, పైరవీలు కోసం మీరు వాడుకున్నారు. లడ్డూకు వాడే నెయ్యిను మైసూర్, గుజరాత్‌కు టెస్టింగ్‌కు ఎందుకు పంపలేదు. గతంలో ఎందుకు పరిశీలించలేదో చెప్పాలి. మీరు బైబిల్ చదువు కుంటాను అన్నారు తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వమని అడిగాం. తెలిసిన వారు ఎవ్వరూ వచ్చినా డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. బీజేపీ ఎందుకు సపోర్ట్ చేస్తుంది అని అడుగుతున్నారు. వైసీపీ కార్యకర్తలు, నాయకులకు ఇచ్చిన నోటీసును జగన్‌కు ఇచ్చినట్టు చెబుతున్నారు. వేంకటేశ్వరస్వామికి అపచారం చేసిన మాట్లాడకూడదా. ఎందుకు ఇన్ని సంవత్సరాల తర్వాత ఇది సమస్యగా మారింది. ఒక సెక్యులర్ దేశంలో ఇలాంటి సమస్య వచ్చింది. నువ్వు వేసిన ఈవో నిన్ను ఎలా డిక్లరేషన్ అడుగుతారు. నీకోసం చట్టాన్ని ఎలా మారుస్తాం. నేను ప్రజల తరపున మాట్లాడుతున్నా. నేను చెప్పేది సమాజహితం కోసం. తప్పు చేసి పదే పదే ఎదురుదాడి చేయడం దారుణం. సిట్ వేశాం సిట్ విచారణ చేస్తుంది. ఈ విషయంలో మేధావులతో మీటింగ్ పెడుతున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# తిరుమల లడ్డూ వివాదం.. సుప్రీంలో విచారణ ఎప్పుడంటే..

ఢిల్లీ: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. తిరుమల పుణ్యక్షేత్రంలో ఇంత అపచారం జరిగిందా అంటూ భక్తులు మండిపడుతున్నారు. అలాగే లడ్డూ కల్తీపై అటు కేంద్రం ఇటు ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. మాజీ సీఎం జగన్, మాజీ టీటీడీ ఈవో ధర్మారెడ్డిలను శిక్షించాల్సిందేనంటూ అమిత్ షా, సుప్రీంకోర్టు సీజేకు పలువురు లేఖలు రాశారు. అంతే కాకుండా సుప్రీంకోర్టు జోక్యం కోరుతూ పలువురు పిటిషన్ దాఖలు చేశారు. అయితే, 30న తిరుమల లడ్డూ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. లడ్డూ వివాదంపై సీబీఐ విచారణకు ఆదేశించాలని సుబ్రమణ్య స్వామి , వైవీ సుబ్బారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విచారణ జరగనుంది.

## నా మతం మానవత్వం.. వైఎస్ జగన్ సంచలనం

తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో పిల్స్ దాఖలయ్యాయి. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యస్వామి వేర్వేరుగా పిల్స్ దాఖలు చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలపై విచారణ చేయాలని సుబ్రహ్మణ్యస్వామి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని సుబ్రహ్మణ్యస్వామి కోరారు. విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో గానీ, నిపుణులతో గానీ విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు.

## సంతకం పెట్టాల్సిందే.. లేకపోతే అడుగుపెట్టనివ్వం

మరోవైపు... తిరుమల లడ్డూపై వివాదం కొనసాగుతుండగా గత టీటీడీ పాలకమండలి నిర్ణయాలపై ఏపీ సర్కార్ విచారణకు ఆదేశించింది. దీంతో ఛైర్మన్ హోదాలో తీసుకున్న నిర్ణయాలపై



వివరణ ఇవ్వాలని వైవీ సుబ్బారెడ్డిని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెవంట్ ఎస్సీ కోరారు. దీంతో వైవీ సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. టీటీడీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం రాష్ట్ర విజిలెన్స్ విభాగానికి లేదని, టీటీడీకి స్వయం ప్రతిపత్తి ఉందని, అంతర్గత విషయాలపై విచారణ చేసేందుకు టీటీడీకీ సొంత విజిలెన్స్ విభాగం ఉందన్నారు. విజిలెన్స్ విచారణ రద్దు చేయాలంటూ సుబ్బారెడ్డి హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.

## పద్మశాలి జాగృతి సమితి ఆధ్వర్యంలో
# బాపూజీ జయంతి వేడుకలు



చొప్పదండి, సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) :శుక్రవారం రోజున ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని చొప్పదండి లోని పద్మశాలి కుల బాంధవులు అందరూ కలిసి పద్మశాలి జాగృతి సమితి ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సిరిపురం శ్రీనివాస్, దూస కైలాష్ పతి, కొక్కుల కనకయ్య, మారంపల్లి నాగభూషణం, సిరిపురం భాస్కర్ ఎలిగేటి జనార్ధన్, అనుమండ్ల కనుకయ్య, మారంపల్లి లచ్చయ్య, దాసరి లక్ష్మీనారాయణ, మావిడాల సత్యనారాయణ ,అనుమండ్ల అంజయ్య, బైరి చంద్రశేఖర్, సిరిపురం మొండయ్య, కట్ల మధు, రుద్ర ప్రభాకర్, సిరిపురం రవికుమార్ ,సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాగుపడిన బాపట్ల గాడియారా స్తంభం

–అనుక్షణం వాహన రాకపోకలకు అడ్డుతగులుతూ ప్రమాదాలకు కారణం అవుతున్న గోవుల సమస్య తిర్చిన కమిషనర్ నిర్మల్ కుమార్

–కోతుల బేడదా నుండి బాపట్ల పురపాలక ప్రజలను కాపాడిన కమిషనర్ నిర్మల్ కుమార్




బాపట్ల సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని గడియార స్థంబాన్ని కమీషనర్ పరిశీలించారు, సంకేతిక కారణాలవలన గత కొన్ని సంవత్సరాలు నుండి పనిచేయకుండా వున్న గడియారాలను పరిశీలించి 3 గడియారలను దగ్గరుండి బాగు చేయించారు మిగిలిన ఒక గడియారం మేజర్ రిపేరులో ఉన్నందున మద్రాస్ నుండి టెక్నీషియన్ ను పిలిపించి అతిత్వరలో ఉపయోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భావన్నరాయణ స్వామి దేవస్థానం వద్ద గోడలకు అటు ఇటు మూత్రవిసర్జన చేస్తూ అపరిశుభ్రంగావున్న గోడలను,రోడ్డును పరిశీలించారు, వెంటనే పాదాచారులకు, వాహనదారులకు అసౌకర్యం కలగకుండా పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలన్నారు. అనంతరం సాంకేతిక కారణాలతో పనిచేయకుండా వున్న "ఐ లవ్ బాపట్ల" విద్యుత్ ఆర్చ్ ను పరిశీలించి, అక్కడ నీరు నిల్వ ఉండుట గమనించి ఇంజనీరింగ్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తంచేశారు. కరెంటుకు సంబంధించి కొన్ని తీగలు దొంగిలించినందున లైట్లు వెలగడంలేదు అని ఎలక్ట్రిషన్ చెప్పగా సత్వరమే అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.కమిషనర్ నిర్మల్ కుమార్ రాక తో బాగుపడుతున్న బాపట్ల అంటున్న బాపట్ల ప్రజలు

## తహసిల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరు వనపర్తి జిల్లా సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : ఆత్మకూరు నూతన తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన షేక్ చాంద్ పాషాను పట్టణ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దారును శాలువా పూలమాలతో సన్మానించారు. ఆత్మకూరు మండల సమస్యలను పరిష్కరించాలని తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని కాంగ్రెస్ నాయకులు తహ సిల్దారుతో అన్నారు. తహసిల్దార్ ను సన్మానించిన వారిలో ఆత్మకూరు మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు షంషేర్ నాగేశ్వర్ రఫీ మాజీ ఉప సర్పంచ్ గంగాధర్ మనీ వర్ధన్ రెడ్డి యాదగిరి శ్రీనివాసులు ఉన్నారు.

# అక్క ఉత్తరం కోసం హైకోర్టుకు వెళ్తా

డా జాడి రామరాజు నేత



ఏటూరునాగారం సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 27 శుక్రవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల సన్న చిన్న కారు రైతులు కార్మికులు అభివృద్ధి కావాలంటే ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చెయ్యాలని ఏటూరునాగారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో 2023 సెప్టెంబర్ 27 28 తేదీలలో నిరాహార దీక్ష చేస్తామని ప్రకటించాగానే నాటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికలలో ఆదివాసీ దళిత బహుజన వర్గాల ఓట్ల కోసం సెప్టెంబర్ 19 రోజున తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఉత్తరం ఇచ్చింది బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో 27/28 రోజున నిరాహార దీక్షలు చేసినాము రెవిన్యూ డివిజన్ 7 అక్టోబర్ 2023 రోజున గత ప్రభుత్వం ఏటూరునాగారం ను రెవిన్యూ డివిజన్ ప్రకటించి జీవో జరిచేసింది కానీ అధికారం లోకి వచ్చిన పార్టీ ఇంప్లిమెంట్ చెయ్యాలి కానీ ఇంతవరకు చెయ్యకపోవడనికి కారణం ఏమిటో నాడు ప్రభుత్వప్రధాన కార్యదర్శి కి ఉత్తరం ఇచ్చిన అక్క ఎందుకు మాట్లాతలేదో చెప్పాలని అన్నారు అదే విదంగా రెవిన్యూ డివిజన్ బస్ డిపో కోసం నిరాహార దీక్ష చేసి రెవిన్యూ డివిజన్ సాధించి సంత్సరం పూర్తి అవుతుంది కానీ ఇంప్లిమెంట్ కాకపోవడనికి ప్రధాన కారణం అక్క ఇచ్చిన ఉత్తరం నా కదా అని హైకోర్టు తీర్పు వచ్చాక రెవిన్యూ డివిజన్ ఇంప్లిమెంట్ కాకాపోతే మంత్రి ఇంటి నిరాహార దీక్ష చేస్తానని అన్నారు అన్నారు

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బంది

జీడి మల్లేష్ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు



ప్ ా జు ా బ ా ద్ నియోజకవర్గం జమ్మికుంట సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : జమ్మికుంట పట్టణంలోని సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గం పూర్తిగా వైఫల్యం చెందింది అని బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ లు తీవ్రంగా ఆరోపించారు. ఈరోజు జమ్మికుంట పట్టణంలోని 26 వ వార్డులో బిజెపి శ్రేణులు పర్యటించి అక్కడున్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వర్షం పడితే చాలు కాలనీలోని అనేక ఇందులో వర్షపు నీరు చేరి ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వార్డులోని కల్లూరి సదానందం అనే వ్యక్తి ఇల్లు వర్షం నీటితో కూలిపోయే ప్రమాదం ఏర్పడిందని, కానీ మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ఇంత పెద్ద సమస్యను చూసి చూడనట్టు వివరించడం దుర్మార్గమని బిజెపి నాయకులు మండిపడ్డారు. వార్డు ప్రజలకు మద్దతుగా బిజెపి నాయకులు ఈరోజు ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పల్లపు రవి, అప్పం మధు యాదవ్ మోతే స్వామి తూడి రవిచంద్ర రెడ్డి మోడెం రాజు బూరుగుపల్లి రామ్ ఉడుగుల మహేందర్ ముకుందం సుధాకర్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ కన్నెబోయిన బద్రి మురికి మహేష్ కేశ స్వరూప దిండిగాల రాజశేఖర్ వడ్లపల్లి శ్రీనివాస్ గంద్ర సంపత్ రావు తదితరులు పాల్గొన్నార

## బాపట్ల పట్టణంలో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల చేత స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం.



బాపట్ల సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు 27/09/2024 న బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ బాపట్ల పట్టణంలో శ్రమదానం కార్యక్రమములను నిర్వహించినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ గారు మాట్లాడుతూ పరిసరాల శుభ్రత లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండడం సాధ్యం కాదని కావున ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత కొరకు కృషి చేయాలని తెలిపారు . కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ. డి. నిరంజన్ బాబు మాట్లాడుతూ పరిసరాల శుభ్రతను కాపాడుకోవడమే కాకుండా స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని , కావున ప్రతి పౌరుడు స్వచ్ఛ కార్యక్రమం లో భాగస్వామిగా మారి స్వచ్ఛభారత్ దివాసు ద్వారా చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమాలు గాంధీజీ అడుగుజాడల్లో నడిచే సమాజ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బాపట్ల రైల్వే స్టేషన్ ప్రాంతము ,బాపట్ల కెనరా బ్యాంక్ పరిసరాలు, చంద్రకళ పార్క్ పరిసరాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ తో పరిశుభ్రంగా ఉండేటట్లు వారి యొక్క దాతృత్వ శ్రమదానం చేసినారు. ఈ కార్యక్రమమునకు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కే. రాజేంద్ర , వై .శృతి , వినయ్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసినారు ప్రొ.డి నిరంజన్ బాబు డీన్ స్టూడెంట్ అఫైర్స్ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల

## వరద బాధితులకు కంచికచర్ల వీరులపాడు మండలాల రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ చేయుత

–బాధితుల సహాయార్థం ఎమ్మెల్యేకు రూ.11,116 రూపాయల చెక్కును అందించిన రిటైర్డ్ ఎంప్లాయిస్ దేశంలో ఏ నాయకుడు చంద్రబాబు మాదిరిగా విపత్తుల సమయంలో ఇలా స్పందించిన దాఖలాలు లేవు

-:నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల వీరులపాడు మండలాల రిటైర్డ్ ఎంప్లాయిస్ సేకరించిన మొత్తాన్ని శుక్రవారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేశారన్నారు. వారు సేకరించిన మొత్తం రూ.11, 116 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్ రూపములో అందజేశారు. అపార అనుభవం, సామాజిక దృక్పథం కలిగిన రిటైర్డ్ ఎంప్లాయిస్ ను ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య అభినందించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, విపత్తు సమయంలో ఏడుపదుల వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించిన చొరవ, సమయస్ఫూర్తి అద్భుతమని ప్రశంసించారు. కలెక్టరేట్‌లో 9 రోజులపాటు బస్సులోనే ఉంటూ అధికారులను చంద్రబాబు పరుగులు పెట్టించారని అన్నారు. వరదలో చిక్కుకుపోయిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపన్నహస్తం అందించారని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పాలన దక్షత వరద బాధితులను విపత్తు నుంచి గట్టెక్కించిందని చెప్పారు. దేశంలో ఏ నాయకుడు చంద్రబాబు మాదిరిగా విపత్తుల సమయంలో ఇలా స్పందించిన దాఖలాలు లేవని తంగిరాల సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత సచ్చిదానంద మూర్తి గారిదే..



పొన్నూరు సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) :భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత పద్మవిభూషణ్ సచ్చిదానంద మూర్తి గారిదేనని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎన్టీఆర్ విజ్ఞాన్ లైబ్రరీ, స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శత జయంతి ఉత్సవాలను వారం రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సచ్చిదానంద మూర్తి గుర్తుగా తమ యూనివర్సిటీ లైబ్రరీలో ఆయన పేరు మీద ఇప్పటికే ఒక బ్లాక్‌ను ఏర్పాటు చేశామన్నారు. సామాన్యులకు తత్వశాస్త్రాన్ని విపులంగా అర్థమయ్యేటట్లు వివరించడంలో ఆయన ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. సచ్చిదానంద మూర్తిగారు ఎన్నో గ్రంథాలను ఆంగ్లంలోను, తెలుగు హిందీలో కూడా రచించి విశ్వవిఖ్యాతి గాంచిన మహా మేధావిగా పేరుగాంచారన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు అందరూ సచ్చిదానంద మూర్తి బోధనలను వారి జీవితంలో అనువదించుకోవాలన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సచ్చిదానంద మూర్తి గారు తన 14వ ఏటనే రచనలు రచించిన మేధావని కొనియాడారు. నేడు ఆయన శత జయంతి ఉత్సవాలను జరుపుకోవడం సమాజానికి ఎంతో అవసరమన్నారు. నేటి తరానికి ఆయన జీవితం ఒక స్ఫూర్తి అని, నేటి యువత ఆయన సూచించిన రాడికల్ ఫిలాసిఫీను అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో శ్రీవాణి పాఠశాల విద్యార్థుల ప్రతిభ



ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) :ఆత్మకూర్ మునిసిపాలిటీ కేంద్రంలో ఇటీవల మున్సిపల్ అధికారులు స్వచ్ఛతాహి - సేవా కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో వివిధ పాఠశాలలకు చెందిన 80 మంది విద్యార్థులు పాల్గొనగా ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి, రెండవ బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ నీ పద్యంలోలో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, కమీషనర్ నాగరాజు విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతిని కైవసం చేసుకున్న ఆయేషా సుమయ్య రెండో బహుమతి అఖిల మూడవ బహుమతి ఆనంద్, వాల్ పెయింటింగ్ లో అభిలాష్ ఆనంద్ హర్షిత బ్రమ్మా అంకిత అమూల్య వర్షిని రాకేష్ ప్రసన్న నవదీప్ చైర్పర్సన్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి పాఠశాల సిబ్బంది గంగాధర్ లతా అభిలాష గంగాధర్ లతా అభిలాష మహేష్ రాఘవేంద్ర వెంకటేష్ పరమేష్ రాజశేఖర్ శివరాం సంధ్య పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-27 వేల ఎకరాల నాన్ కమాండ్ ఏరియాకు సాగునీరు

-248 కోట్ల రూపాయల వ్యయంతో కాలువల త్రవ్వకాలు



చొప్పదండి,సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) :ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకు అండగా ఉంటూ...అన్ని రంగాల్లో రైతులకు పెద్ద పీట వేస్తుందని, రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం రోజున వరద కాలువకు తూములు ఏర్పాటు చేసి మోతె కాలువల ద్వారా 248 కోట్ల రూపాయలతో చొప్పదండి నియోజకవర్గంలోని దాదాపు 27 వేల ఎకరాల నాన్ కమాండ్ ఏరియాకు సాగునీరు అందించేందుకు చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో భూ నిర్వాసితులతో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... నియోజక వర్గంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేలా మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మోతె రిజర్వాయర్ కి ప్రత్యమ్నాయంగా చేపట్టిన మోతె కాలువల పనులను తొందర్లోనే పూర్తి చేసి ఇక్కడి రైతుల కాళ్ళు కడుగుతామన్నారు. కాలువల కోసం తమ విలువైన భూములు ధారాదత్తం చేసిన వారికి ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేమని, వారికి ఎంత చేసినా తక్కువేనని వారికి నా పాదాభివందనాలు తెలియజేస్తున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని, ప్రతీ పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో ఇప్ప శ్రీనివాసరెడ్డి,పద్మాకర్ రెడ్డి, నీరజ రెడ్డి,కొత్తూరు మహేష్,మునిగాల రాజేందర్, ముద్దం తిరుపతి,బత్తుల లక్ష్మీనారాయణ,పురం రాజేశం, పెరుమళ్ళ గంగయ్య, నిజానపురం చందు,పెద్ది రాజేందర్,కనుమల రాజశేఖర్, కొట్టే కోల తార లక్ష్మణ్,ఆకుల సురేష్, సత్తు శ్రీనివాస్, సంబోధి సునీల్, సుధాకర్ గౌడ్,కూకట్ల రాజేష్, బండారి అఖిల్,భూ నిర్వాసిత రైతు కుటుంబాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలతో పాటు గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, మల్లన్నపల్లె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## లేబర్ ఆఫీసర్ గా జి ప్రభాకర్ బాధ్యతలు స్వీకరణ



రేపల్లె సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) :కార్మికులకు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని బాధ్యతలు చేపట్టిన లేబర్ ఆఫీసర్ జి ప్రభాకర్ తెలియజేశారు శుక్రవారం స్థానిక కార్మిక శాఖ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్ గా బాధ్యతలను సేకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు బాలలను కార్మికులను ఉపయోగించరాదని అలా చేస్తే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## తమ్మినేని కి సత్కరించిన మున్సిపాలిటీ నాయకులు



ఆమదాలవలస సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) :ఆముదాలవలస మున్సిపాలిటీ 23 వార్డుకు చెందిన నాయకులు కార్యకర్తలు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కు అభినందనలు తెలియజేశారు ఇటీవల శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ పార్టీ పరిశీలకులుగా నియమితులైన తమ్మినేని సీతారాం ను తన నివాసం వద్ద మున్సిపాలిటీకి చెందిన నాయకులు కార్యకర్తలు దుస్సాలలతో సత్కరించి శుభాభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రమేష్ కుమార్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు దుంపల శ్యామలరావు పొడుగు శ్రీను బిట్టు దుంపలు చిరంజీవి బొడ్డేపల్లి రాజు పొన్నాడ చిన్నారావు కుసుమంచి శ్యామ్ ప్రసాద్ సిల్ల మల్లి గుడ్ల బాబు కుప్పిలి సత్యనారాయణ పొదిలాపు తిరుపతి రావు బొడ్డేపల్లి రమణ మూర్తి తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలి




రేపల్లె సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) :స్థానిక ఏ బి ఆర్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల రేపల్లె నందు చరిత్ర విభాగం వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా సెమినార్ హాలు నందు సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల చరిత్ర శాఖధ్యక్షులు డాక్టర్ ఎం దాసు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ లో వివిధ ప్రాంతాలు సందర్శించి చారిత్రిక ఆధారాలు తెలుసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీ బి కోటేశ్వరరావు, డాక్టర్ వి. వి. రవీంద్ర, కె బాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు...

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ , ఎన్ సి సి విద్యార్థులు



రేపల్లె సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల రేపల్లె నందు ఎన్ సిసి మరియు ఎన్ ఎస్ ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ అనే కార్యక్రమం లో భాగంగా విద్యార్థులచే కళాశాల ప్రాంగణం నుండి రైల్వేస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ లో విద్యార్థులు ప్లకార్డులు చేతబూని, క్లీన్ రేపల్లె సేవ్ రేపల్లె, మరియు గ్రీన్ రేపల్లె వంటి నినాదాలతో ప్రజలను చైతన్య పరిచారు. అనంతరం విద్యార్థులు కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. భారత ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు ఎన్ సి సి కేర్ టేకర్ కే. బాలగురవయ్యా మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎమ్ దాసు, కామర్స్ అధ్యాపకులు డాక్టర్ పి మురళి, రసాయన శాస్త్ర అధ్యాపకులు శ్రీ బి కోటేశ్వరరావు, డాక్టర్ వి వి రవీంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

## కామ్రేడ్ బుజ్జిగా బాలరాజు ఆరవ వర్ధంతి సభ



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : వరంగల్ నగర పరిధిలోని 65 డివిజన్ ఎల్లాపూర్ లో కామ్రేడ్ మజ్జిగబాలరాజు ఆరో వర్ధంతి సభ కు ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కర్ర బిక్షపతి జెండా ఆవిష్క రించి అనంతరం మాట్లాడుతూ బాలరాజు ఆశయాలను కొనసాగించాలి గ్రామీణ ప్రాంతాలకు అతీతంగా ఉన్నటువంటి గ్రామాల లో భారత కమ్యూనిస్టుపార్టీని బలోపేతం చేయాలి. పేదవారికి న్యాయం జరిగేలా మన పార్టీ అండగా ఉండాలి అని సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో కుమారుడు అజయ్ కుమార్ సీనియర్ నాయకులు మోత లింగారెడ్డి మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి కర్రే లక్ష్మణ్ మనోహర్ ఆర్ రాజయ్య చిరంజీవి శంకర్ తిరుపతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కార్మికులు ఐక్యంగా పోరాటాలలోకి రావాలి



రేపల్లె సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : మండల కేంద్రమైన నిజాంపట్నం కార్యాలయంలో శుక్రవారం సిఐటియు నిజాంపట్నం మండల మహాసభలో సీఐటీయూ మండల కన్వీనింగ్ కమిటీ ఎన్నిక జరిగింది... కార్మికులు ఐక్యంగా పోరాటంలోకి రావాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ పిలుపు.... మండల కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగినా సీఐటీయూ మండల మహాసభలో మండలం పరిధిలోని సిఐటియులో అంగన్వాడి,ఆశ,ఆటో,భవన నిర్మాణం,వీఆర్ఏ,గ్రామ పంచాయతీ రంగాల కార్మికులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ దేశంలో కార్మికవర్గ సమస్యల మీద సిఐటియు అనేక చారిత్రాత్మక పోరాటాలు నిర్వహించిందని, నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయని, కార్మిక సమస్యలపై ఎవరి సమస్యలు వాళ్లు అని కాకుండా ఉమ్మడిగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని సిఐటియు దేశవ్యాప్తం ఉద్యమంలో భాగంగా నిజాంపట్నం మండల కేంద్రంలో అన్ని రంగాల కార్మికులతో సిఐటియు మండల కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేశామని,రాబోయే కాలంలో నిజాంపట్నం మండలం పరిధిలో స్థానికంగా ఉన్న రొయ్యలు తొడాలు తీసే మహిళా కార్మికులు,ఇతర అసంఘటిత రంగంలోని ముఠాకార్మికులా సమస్యలపై సిఐటియుగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.సిఐటియు మండల నూతన కన్వీనింగ్ కమిటీ 14 మందితో ఎన్నిక జరిగింది. కన్వీనర్ గా వై.మేరీమణి,కో కన్వీనర్ గా సిహెచ్.ప్రహ్లాదుడు,కమిటీ సభ్యులుగా ఉష, రాజేశ్వరి, రత్నబాబు, వరలక్ష్మి, శ్రీరాములు సుబ్బారావు తదితరులుని ఎన్నికచేయటం జరిగింది.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎన్.శివశంకర్, మండలం పరిధిలో సిఐటియులో వివిధ రంగాల కార్మికులుపాల్గొన్నారు...

## పద్యం ద్వారా కుల రక్తసిని నేలకూలిచిన వ్యక్తి మహాకవి గుర్రం జాషువా

### నేడు జాషువా జయంతి వేడుకలు



రేపల్లె సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) :తెలుగు పద్యాన్ని తేనెలో ముంచి అందించిన అమరకవి గుర్రం జాషువా129వ జయంతోత్సవ వేడుకలు శనివారం పట్టణంలోని శ్రీ విశాఖ జూనియర్ కాలేజ్ ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చందోలు దేవదాస్, జూలకంటి బుజ్జిబాబు తెలిపారు. ఈ మేరకు గుర్రం జాషువా జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్యాన్ని ఆయుధముగా మలచి కుల రక్కసిని నేల కూల్చిన కవి యోధుడు గుర్రం జాషువా అని కొనియాడారు. అంటరాని కులంలో పుట్టిన తాను శివాలయంలోకి వెళ్లి శివుడుతో మొర పెట్టుకోవడానికి అవకాశం లేకపోవడంతో మహాకవి జాషువా గబ్బిలం ద్వారా కాశీ నుండి కన్యాకుమారి వరకు అన్ని దేవాలయాలకు వెళ్ళగలిగిన గబ్బిలంకు తన గోడును చెప్పి కాశీలో ఉన్న శివాలయానికి వెళ్లి అక్కడ శివుడితో తన మొర వినిపించాలని గబ్బిలం పుస్తకాన్ని రచించారు.1895 సెప్టెంబర్ 28న వినుకొండలో లింగమాంబ, వీరయ్య దంపతులకు జన్మించాడని చెప్పారు. చిన్నతనం నుండి అంటరాని తనపు అమానుష నిప్పుల కొలిమిలో నిలబడే చదువు కొనసాగించారని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిమల పెండ్లిండ్లు చేయుటకు వందలు వేలు విచింతూరు కానీ శూన్యములైన పేద పకీరుల పాత్రలన్ మెతుకు విదల్పది భారతావని అయినా ముప్పది మూడు కోట్ల దేవతలు ఉన్న దేశంలో పేదలకు వెతుకు విడుదలచటానికి మనసు రాదని జాషువా తాను రచించిన కండకావ్యాల్లో తెలియజేశారన్నారు పద్య సాహిత్యంపై మక్కువతో సంస్కృత, తెలుగు కావ్యాలు చదివి కలం పట్టారని తెలిపారు జషువా పద్య రచనలో దిట్ట అని, వీరి గబ్బిలం, పిరదౌశి, కాందిశీకులు, ముంతాజ్మహల్, క్రీస్తు చరిత్ర ఇంకా ఎన్నో ఖండ కావ్యాలు వీరికి సన్మాన సత్కారాలు అందించాయని వివరించారు. కవి కోకిల, కవి విశారద, కవి సింహ, కవి దిగ్గజ, మధుర శ్రీనాథ్, కవి సామ్రాట్, నవయుగ కవి చక్రవర్తి, కళాప్రపూర్ణ, పద్మభూషణ్ ఇలాంటివెన్నో బిరుదులు పురస్కారాలు అందుకున్నా మహా కవి జాషువా అన్నారు. ఆ మహాకవి జాషువాను స్మరించుకుంటూ... రచయితలకు మరియు వివిధ రంగాలలో సేవలందించిన వారికి ఘన సత్కారములు చేస్తున్నట్లు తెలిపారు. కావున కవులు, రచయితలు, మేధావులు మరియు ప్రజలు విచ్చేసి ఈ సభను జయప్రదం చేయవలసినదిగా కోరారు.

## శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద పందిరిరాట మహొత్సవం



ఏలేశ్వరం,సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద శుక్రవారం పందిరి రాట మహొత్సవంలో కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకటరావు మాట్లాడుతూ రానున్న శరన్నవరాత్రుల సందర్భంగా ముందుగా పందిరి రాట వేయడం ఆనవాయితీగా వస్తుందని,ఈ పందిరి రాట మహొత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుత్తుల భ్రమరాంబిక, అర్చకులు, పసుపులేటి శీను, ప్రగళ్లపాటి కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం

### ఇటీవల వర్షాలకు కూలిపోయిన అప్పన్నపాలెం వంతెన నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ



కాకినాడ జిల్లా ,సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : ప్రత్తిపాడు నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఏలేశ్వరం నగర పంచాయితీ, 8 వ వార్డు అప్పన్నపాలెం లో నియోజకవర్గ అబ్జర్వర్ డివివి సత్యనారాయణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు తో కలిసి ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ముందుగా ఇది మంచి ప్రభుత్వం పోస్టర్ మరియు స్టిక్కర్ లను ఆవిష్కరించిన అనంతరం ఎన్డీయే కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే సత్య ప్రభ. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయిన ఏలేశ్వరం, అప్పన్నపాలెం వంతెనను త్వరలోనే నిర్మించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాల నేతలు సమావేశం

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఎన్నిక



ఏలేశ్వరం,సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట మండల కమిటీ ఎన్నిక ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఎన్నికయింది ఈ మేరకు ఏలేశ్వరం మండల పరిధిలోని గ్రామాలకు చెందిన మాల నేతలు సమావేశం అయ్యి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది గత ఆగస్టు ఒకటవ తేదీన అత్యున్నత న్యాయస్థానం తీర్పులో వెలువరించిన ఎస్సీ వర్గీకరణ స బబు అని ఆయా రాష్ట్రాలు వర్గీకరణ అమలు చేసుకోవచ్చని ఇచ్చిన తీర్పును సమావేశం తీవ్రంగా పరిగణించింది వర్గీకరణ అంశం మాలలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది అని అందుచేత మాలలు అంతా ఏకమై వర్గీకరణ అడ్డుకోవాలని సమావేశం నిర్ణయించింది భవిష్యత్తులో మాల నేతలు సమావేశం నిర్మిరామంగా పోరాడాలని తీర్మానించింది త్వరలో మండల కమిటీ నాయకత్వాన్ని ఊరూరు తిరిగి మాలలను చైతన్యపరచాలని కమిటీ నిర్ణయించింది ఈనెల 29 తేదీన ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు కమిటీ సమావేశం అయ్యి మరికొన్ని అంశాలను చర్చించి భవిష్యత్తు కార్యచరణను ప్రకటిస్తుంది సమావేశానికి కుప్పలు నాగభూషణం నూకతాటి సతీష్ బత్తిన శ్రీనివాసు గురుపూడి కొండబాబు తరలపాటి బాబులు పీతల నూకరాజు వసంత యోహాను బుంగ సతీష్ తదితరులు నాయకత్వం వహించినారు

# రామగుండం కార్పొరేషన్ పరిధిలో అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఓ షాడో ఎమ్మెల్యే...!

**-షాడో ఎమ్మెల్యే కన్ను ప్రస్తుతం పటేల్ కంపెనీ, ఆర్ ఎఫ్ సి ఎల్, ఎన్టీపీసీ ప్రైవేట్ కాంట్రాక్టర్లపై పై కావచ్చు ...!!**

**-కేవలం అవినీతి సొమ్ముకు ఆశపడే ఈ భయభ్రాంతులు, బెదిరింపులు....**

**-బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ ఆరోపణలు...**

రామగుండం సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) :రామగుండం కార్పొరేషన్ లో అధికారులను భయభ్రాంతులకు గురిచేసినటువంటి షాడో ఎమ్మెల్యే ఇప్పుడు అతని కన్ను స్థానికంగా ఉన్న పటేల్ కంపెనీ కావచ్చు ఆర్ ఎఫ్ ఎల్ కావచ్చు ఎన్టిపిసి పై పడడం స్థానికంగా ఉన్న అమాయక ప్రజల నుండి అవినీతి సొమ్ముకు ఆశపడే...? అని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రకటనలో పేర్కొన్న విధంగా రామగుండం కార్పొరేషన్ లో కోటి రూపాయల స్క్రాప్ దొంగతోనం జరిగితే అప్పటి పాలకులు పట్టించుకోలేదు. మరి ప్రస్తుతం కాంగ్రెస్ శాసనసభ్యులుగాని, షాడో ఎమ్మెల్యే గాని ప్రస్తుతం రామగుండం కార్పొరేషన్ లో లీడర్ గా ఉన్న వ్యక్తులు స్పందించక పోవడానికి పలు అనుమానాలకు తావిస్తోంది. వీరికి కూడా అందులో భాగస్వామ్యం ఉందా....! స్థానికులకు ఉద్యోగాల పేరిట గతంలో మాజీ శాసనసభ్యులు ధర్నాలు, రాస్తారో చేసి ఆర్ ఎఫ్ సి ఎల్ లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు అంటూ దాదాపు 50 కోట్ల అవినీతికి పాల్పడడం జరిగింది. అది అందరికీ తెలిసిన విషయమే దానిని బయటకు తీస్తానని,



ఎలక్షన్ల ముందు కల్లబొల్లి మాటలు చెప్పి అనేక వాగ్దానాలు చేసిన స్థానిక, ప్రస్తుత శాసనసభ్యులు దానిపై నోరు మెదపడం లేదు ఇప్పుడు కొత్తగా పటేల్ కంపెనీ కావచ్చు ,ఆర్ ఎఫ్ ఎల్ కావచ్చు కంపెనీలో పని చేస్తున్న ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వాళ్లను స్థానికత పేరు మీద వాళ్లను వెళ్ళగొట్టి అమాయకులైన స్థానిక ప్రజల నుండి అక్రమంగా అవినీతికి పాల్పడడం కోసమే అవినీతి సొమ్ముకు ఆశపడే ఈ విధంగా చేస్తున్నారా...! దీని వెనక పూర్తిగా షాడో ఎమ్మెల్యే అండదండలు పుష్కలంగా ఉన్నాయని ప్రజలందరూ అనుకుంటున్నారు. ఇది చాలా దుర్మార్గమైనటువంటి చర్య.... స్థానికంగా ఉన్న ఆర్ ఎఫ్ ఎల్ ,ఎన్టిపిసి ల తో పాటు పటేల్ కంపెనీ యజమాన్యాలు భయభ్రాంతులకు గురిచేసి అందులో పని చేస్తున్నటువంటి కాంట్రాక్టర్లను కూడా భయభ్రాంతులకు గురిచేసి, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. చాలా దుర్మార్గమైనటువంటి చర్య అని పేర్కొన్నారు. గతంలో మాజీ శాసనసభ్యులు చేసిన తప్పులను మళ్లీ షాడో ఎమ్మెల్యే రూపంలో స్థానిక శాసనసభ్యులు ఈ ప్రాంతంలో అమాయక ప్రజలను దోచుకోవడానికి ఈ విధంగా చేస్తున్నారు. దీన్ని భారతీయ జనతా పార్టీ పూర్తిగా ఖండిస్తోంది. రాబోయే రోజుల్లో ఇలాంటి విషయాలపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని, ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను అని ప్రకటనలో పేర్కొన్నారు .ఇలాంటి అవినీతి అక్రమాలకు ఎవరు పాల్పడిన, ఏ పార్టీ వాళ్ళు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, పోలీస్ శాఖ వారిని, సంబంధిత అధికారులను భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని ప్రకటన లో పేర్కొన్నారు.

# మాదిగల పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన కేఆర్ నాగరాజు ను ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలి

**-మంద కుమార్ మాదిగ**

**-ఎం ఎస్ పి జాతీయ నాయకులు**



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : కేవలం మాలల ఓట్లతోనే గెలిచానని విర్రవీగుతున్న కేఆర్ నాగరాజు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలి మాదిగల పైన అనేచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే నాగ రాజు క్షమాపణ చెప్పాలని ఎంఎస్పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ అన్నారు.ఈరోజు హసన్పర్తి మండల కేంద్రంలో ఎంఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ కేవలం మాలల ఓట్లతోనే గెలిచానని చెప్పిన ఎమ్మెల్యే నాగరాజ్ తక్షణమే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచి గెలవాలని సవాలు విసిరారు. రాజ్యాంగబద్ధమైన ఎమ్మెల్యే పదవిలో ఉండి రాజ్యాంగం మీద ప్రమాణం చేసి నిండు అసెంబ్లీలో ఏ కులానికి ఏ మతానికి ఏ వర్గానికి అనుకూలంగా ఉండనని అన్ని కులాలను సమానంగా చూస్తానని భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఇప్పుడు కేవలం ఒక మాల మహానాడు అధ్యక్షుడిగా మాట్లాడుతున్న కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మంద కృష్ణ మాదిగ ఏనాడు మాలలకు టికెట్ ఇవ్వద్దని చెప్పలేదని కేవలం జనాభా దామాషా ప్రకారం మాత్రమే మాదిగలకు టికెట్లు ఇవ్వాలని మంద కృష్ణ మాదిగ కోరారని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మరియు ఎమ్మెల్యే వివేకు తమకు మంత్రి పదవి తెచ్చుకోవడం కోసం బయటికి మాలల కోసం మాట్లాడుతున్నట్టు మాల సమాజాన్ని నమ్మిస్తున్నారని మాల సమాజం అలర్ట్ గా ఉండాలని ఆయన మాల సమాజానికి విజ్ఞప్తి చేశారు. గద్దర్ పైన పోలీసులు కాల్పులు జరిపినప్పుడు కె ఆర్ నాగరాజ్ ఎందుకు ఖండించలేదని అన్నారు.గద్దర్ పైన కాల్పులు జరిగినప్పుడు ఎవరు మాట్లాడకున్న మంద కృష్ణ మాదిగ గద్దర్ పైన జరిగిన కాల్పులను ఖండించి గద్దర్ కు అండగా నిలబడ్డారని ఆయన గుర్తు చేశారు మంద కృష్ణ మాదిగ పోరాటం చేసింది కేవలం మాదిగల కోసమే కాకుండా మాలలకు ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ మాలల పక్షాన నిలబడి మంద కృష్ణ మాదిగ పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. కె ఆర్ నాగరాజు మొన్న హైదరాబాదులో మాల ఉద్యోగస్తుల మీటింగ్లో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాన్ని కేవలం మాదిగలు వాడుకుంటూ దానిని నిర్వీర్యం చేస్తున్నారని మాట్లాడడాన్ని మంద కుమార్ మాదిగ ఖండించారు. అసలు ఎస్సీ ఎస్టీ చట్టాన్ని కాపాడిందే మంద కృష్ణ మాదిగ అని గుర్తు చేశారు 2018లో ఎస్సీ ఎస్టీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం ఇదే వరంగల్ ప్రకాశ్ రెడ్డి పేటలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ ఎస్టీ ప్రజలను ఏకం చేసి లక్షలాది మందితో మీటింగ్ పెట్టి ఎస్సీ ఎస్టీ చట్టం నిర్వీర్యం కాకుండా కాపాడింది మంద కృష్ణ మాదిగ అని గుర్తు చేశారు.కె ఆర్ నాగరాజు దేశరతుగా బే శరత్తుగా మాదిగలకు మరియు మందకృష్ణ మాదిగ కు క్షమాపణ చెప్పి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం కె ఆర్ నాగరాజు మీద మాదిగల ఉద్యమం ఉధృతం చేస్తామని కేఆర్ నాగరాజ్ వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఏ మాదిగ బస్తీలోకి రాకుండా మాదిగలు అడ్డుకొని తరిమికొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును అవహేళన చేస్తూ మాట్లాడిన కేఆర్ నాగరాజు మాటలను తక్షణమే సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని కె ఆర్ నాగరాజు మీద చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును విజ్ఞప్తి చేశారు. మరియు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుకూలంగా నిండు అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీల వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చినా కూడా రేవంత్ రెడ్డి మాటను కూడా బేకాతర్ చేస్తూ రేవంత్ రెడ్డిని అవహేళన గా మాట్లాడిన కేఆర్ నాగరాజ్ పైన రేవంత్ రెడ్డి చర్యలు తీసుకొని కాంగ్రెస్ పార్టీ నుండి కేఆర్ నాగరాజును సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ , ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు పుట్ట రవి మాదిగ , బిర్రు మహేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ , ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , ఎంఎస్పి జిల్లా నాయకులు బొక్కల నారాయణ మాదిగ , ఆరేపల్లి పవన్ మాదిగ ,గోలి సుధాకర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ , జిల్లా కార్యదర్శి మంద స్వరాజ్ మాదిగ , సుంచు రజిని కుమార్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మంద వర్ధన్ మాదిగ , మాదిగ కళామండలి శ్రీనివాస్ మాదిగ ,ఎంఎస్పి జిల్లా కార్యదర్శి రాజారపు కిరణ్ మాదిగ,మేకల రమేష్ మాదిగ , రేణిగుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ ,ఎర్ర రాము మాదిగ , ఎల్లేష్ మాదిగ , ఎంఎస్పి మండల నాయకులు మంద వీరస్వామి మాదిగ నాయకులు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు నందిపాక అరవిందు మాదిగ చింతగట్టు గ్రామ అధ్యక్షుడు రాజారపు స్మారత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ హాస్పిటల్ వైస్ చైర్మన్ కు చిరు సత్కారం



ఏలేశ్వరం,సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ గా ఇటీవల ఎన్నిక కాబడిన జొన్నాడ వీరబాబును మిత్రులు సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ పెద్దలు బాధ్యతను అప్పగించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు.ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చెందేలా నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సామంతులు భాస్కర రావు,శిడగం రామకృష్ణ,బంక రాజు,దండు సత్యనారాయణ,తిరుపతిరావు, కురాడ విజయ్,దత్తి కిషోర్,శిడగం శ్రీను,సొలాపు సత్తిబాబు,కూనపురెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆవాసం స్కూల్‌కు సౌండ్ సిస్టం అందజేత

**-ఆవాస విద్యాలయానికి సౌండ్ సిస్టం బహూకరణ**

**-2008-09 బ్యాచ్ ఎస్ఎస్‌సీ స్టూడెంట్స్‌ను అభినందించిన ఉపాధ్యాయులు**



జనం రీపోటర్ న్యూస్ హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : 50 వేలు విలువ చేసే ఆడియో సిస్టంను అందించిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు ఉడతాభక్తిగా సాయం చేశారు. వివరాల్లోకెళితే.. జమ్మికుంట పట్టణ పరిధిలోని కేశవపురంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయానికి శుక్రవారం ఆ స్కూల్‌లో చదువుకున్న 2008-09 ఎస్ఎస్‌సీ బ్యాచ్ స్టూడెంట్స్ సౌండ్ సిస్టం బహూకరించారు. పాఠశాలలో పలు కార్యక్రమాల నిర్వహణకు ఆడియో సౌండ్ సిస్టం లేక కొంత ఇబ్బంది కలుగుతున్నదన్న విషయాన్ని ఉపాధ్యాయులు తెలపగా, విద్యార్థులు ముందుకొచ్చి అందజేశారు. రూ.50 వేలు విలువ చేసే సౌండ్ సిస్టంను స్కూల్‌కు అందించడటం పట్ల ఆవాస విద్యాలయం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు. తమ ఉన్నతికి తోడుపడిన పాఠశాలకు తిరిగి తమ వంతు సాయం చేయడం సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా ఆవాస పూర్వ విద్యార్థులు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు సుధాకర్ రావు పోల్సాని, పూర్వ ప్రధాన చార్యులు టి. రాజమౌళి, ఉపాధ్యాయులు సర్వోత్తమ్ రెడ్డి, శ్రీకాంత్, ఆవాస పూర్వ విద్యార్థులు శివనాథుని తరుణ్, ఉప్పుల మహిపాల్ రెడ్డి, నాగమల్ల రాజేష్, లోనే ప్రశాంత్, వలబోజు రమణాచారి, ముల్లుపోజు కమలాకర్, కందాల సాయికుమార్, గాజుల సాగర్, బండి రంజిత్ కుమార్, సాకర్ మాన్ వెంకటేష్, అంబీరు శ్రీకాంత్, పెద్ది తిరుపతిరెడ్డి, కాశిరెడ్డి రాజు, డబ్బేట రాకేష్, ఆశ్వతి సంతోష్, ముసుకు శ్రీనివాస్, పొన్నాల నరేష్, సింగ కృష్ణమోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ బాపూజి జయంతి వేడుకలు



జూలపల్లి,సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : జూలపల్లి మండలంలోని, పెద్దాపూర్ గ్రామం లో కొండా లక్ష్మణ బాపూజి జయంతి సందర్భంగా గ్రామ పద్మశాలి సంగం అధ్యక్షులు కొక్కుల భద్రయ్య ఆధ్వర్యంలో లో బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరు అయినా బి జే వైఎం ఉపాధ్యక్షులు కంకణాల జ్యోతిబాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి లక్ష్మణ బాపూజి జయంతి సందర్భంగా బలహీన వర్గాల వారందరమూ ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలను నేరవెర్చే విదంగా ప్రతి ఒక్కరు పని చేయాలనీ వచ్చే జయంతి కార్యక్రమాన్ని మన గ్రామము లో విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించాలని దానికి తగిన విదంగా నేను కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కని శంకరయ్య, మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్, జక్కని ఉమేష్, వొడ్నాల శేఖర్, కొక్కుల బుమయ్య, చంద్రమౌళి, చిప్ప వెంకటేషం, కొక్కుల రాజేశం, నర్సయ్య, రాజమౌళి, శంకరయ్య, సామల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047పై గ్రామ సభ



మొగల్తూరుసెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : వికసిత్ భారత్ సాధనకు ప్రతీ ఒక్కరూ సాధనతో పాటు స్వర్గాంధ్ర 2047 లక్ష్యసాదనకు గ్రామస్థులంతా సహకరించాలని గ్రామ సర్పంచ్ పడవల మేరీ కోరారు. అభివృద్ధి చెందుతున్న దేశంలో స్వాతంత్ర్యం సాధించి 2047కి వంద సంవత్సరాలు పూర్తిఅవుతుందని అప్పటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాల్లో గ్రామస్థులంతా భాగస్వాములు కావాలన్నారు. ఇందుల్లో భాగంగా రానున్న ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజాభిప్రాయాలు క్యూఆర్ కోడ్ ద్వారా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, పడవల సత్మనారాయణ పంచాయతీ కార్యదర్శి గంగన్న, సచివాలయ కార్యద రులు గంటా సుబ్బారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపు ఓటములు సహజం

## కనిగిరిఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రా



కనిగిరిసెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : క్రీడలలో గెలుపు ఓటములు సహజమని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి అన్నారు.ప్రతియొక్క విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. శుక్రవారం మండలంలోని కంచర్లవారి పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నియోజక వర్గస్థాయి ఆటలపోటీలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.విధ పాఠశాలలనుండి వచ్చిన క్రీడాకారులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎమ్మెల్యేకు పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయుల తోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# ఈనెల 30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

రేపల్లె సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : ఈనెల 30వ తేదీన 11 గంటలకు స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో కౌన్సిల్ సమావేశం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ తెలియజేశారు శుక్రవారం మాట్లాడుతూ ఎజెండాలో ఎనిమిది అంశాలు ఉన్నాయని వాటిని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆమోదించాల్సి ఉందన్నారు ఈ సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు పాల్గొనాలని ఆమె తెలియజేశారు

# నేవీరాడారవిషయంలో వదంతులు నమ్మవద్దు..!!

-ప్రజలను భయ బ్రాంతులకు గురి చెసే యత్నం..!"

-నేవీ రాడార్ అనేది దేశ రక్షణకు సంబంధించినది..!!

-పర్యావరణం, రేడియేషన్ అంటూ కమ్యూనిస్టుల తప్పుడు ప్రచారం

-నమ్మవద్దని స్పష్టం చేసిన మేధావులు..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : నేవీ రాడార్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలలో భయాందోళనలు కలిగే వదంతులు సృష్టిస్తున్నారని, కమ్యూనిస్టుల తప్పుడు ప్రచారం నమ్మవద్దని మేదావుల సమావేశంలో పేర్కొన్నారు. గురువారం వికారాబాద్ లో నిర్వహించిన సమావేశంలో పలువురు వివిద రంగాలకు చెందిన విద్యావేత్తలు, రిటైర్డ్ ఉద్యోగులు, నాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులు పాల్గొని తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఏ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు వచ్చినా, దానిని అడ్డుకునేందుకు కమ్యూనిస్టులు ముందుంటారని ఆరోపించారు. నేవీ రాడార్ అనేది దేశ రక్షణకు సంబందించినదని, దానికి దేశంలో ఎక్కడ ఏ భూమి కావాలన్నా భారత పౌరులు భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటారని చెప్పారు. రెండు సంవత్సరాల పూర్వమే నేవీ రాడార్ అనే ప్రక్రియ మొదలై, అన్ని పార్టీలు, స్థానిక ప్రజలు అక్కడి ధామగుండం ఆలయ భక్తులు, పూజారి రాడార్ కు సహకరించేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. ఇప్పుడు రాడార్ పనులు ప్రారంబించే ముందు కమ్యూనిస్టు నాయకులు తలదూర్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నేవీ అధికారులకు, సైంటిస్టులకు తెలియని కొత్త కొత్త అబద్ధపు విషయాలు ప్రజలలోకి చోప్పించేందుకు యత్నిస్తున్నారని అరోపించారు. నేవీ రాడార్ వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, చెట్లు నరికేస్తారని, వరదలు వస్తాయని, రేడియేషన్ వచ్చి ప్రజలు రోగాల భారిన పడతారనే అటువంటి అబద్ధాలను ప్రజలకు చెప్పి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఎవ్వరు ఇలాంటి వదంతులు నమ్మకూడని సూచించారు.

# శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి,



పటాన్చెరు నియోజకవర్గంసెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : అలుపెరుగనిపోరాట యోధుడికి.. ఘన నివాళి!! శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి అర్పించిన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ఆయనకు నివాళులు అర్పించారు.



పటాన్ చెరు పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే అక్కడే నిర్వహించిన అన్నదానం లో పాల్గోన్నారు. ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం మొదలు, తెలంగాణ తొలి, మలి తొలిదశ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర చాలా విశిష్టమైనదన్నారు. స్వరాష్ట్ర కల సాకారం కావడంలో బాపూజీ కృషి చాలా గొప్పదన్నారు. ఆయన స్ఫూర్తితోనే భవిష్యత్తులో తామూ ప్రజల పక్షాన నిలిచి వారికి మెరుగైన సేవలు అందేలా పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నేతలు రమేష్ , వంగరి అశోక్ , రాములు , రాజు, స్థానిక నాయకులు, యువత పాల్గొన్నారు,

# మార్కెట్ కమిటీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

## చైర్మన్ గా బొమ్మరవేణి తిరుమల తిరుపతి,వైస్ చైర్మన్ గా పిండి సత్యం



రామడుగు,సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : రాత్రనక పగలనకా కష్టపడి, చెమటోడ్చి పండించిన పంటను రైతులు మార్కెట్ కి తీసుకువస్తే వారికి సరైన మద్దతు ధర లభించి, దళారుల చేతిలో రైతులు మోసపోకుండా చర్యలు తీసుకొని, మార్కెట్ కు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండావారికీ అన్ని రకాల వసతులు కల్పిస్తూ రైతులను గౌరవించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల తిరుపతి, వైస్ చైర్మన్ పిండి సత్యం లు తెలిపారు. నూతనంగా నియమకమైన రామడుగు మండలం గోపాల్ రావు పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం గురువారం రోజున బాధ్యతలు స్వీకరించడం జరిగింది.మార్కెట్ కమిటీ చైర్మన్ గా బొమ్మరవేణి తిరుమల తిరుపతి,వైస్ చైర్మన్ గా పిండి సత్యం,డైరెక్టర్లు పదవి బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా ఎన్నికైన చైర్మన్ తిరుమల మాట్లాడుతూ..... రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం కార్యదర్శి నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను పార్టీ కార్యకర్తలు శాలువాలతో కప్పి ఘనంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి, డిసిసి ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,బీసీ సెల్ జిల్లాచైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్,సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ కార్యదర్శి,గోపాల్రావుపేట మార్కెట్ కమిటీ పాలకవర్గం డైరెక్టర్లు మేకల స్వామి,పొన్నం కనుకయ్య,జక్కుల బాబు,మొలుగురి రాజశేఖర్ కంది వేణుగోపాల్ రెడ్డి,తౌర్రికొండ నారయణ,పోడేటి శంకరయ్య,పురంశెట్టి లక్ష్మణ్,కుంబాల రాజేశం,కట్కూరి మల్లేశం,బి సత్యనారయణ,బదుగు ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర




కనిగిరిసెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాలు అవకాశాలు కలిపించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో కనిగిరిలో జాబ్ మేళనిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహరెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ కంపెనీ ప్రతినిధులతోపాటు నిరుద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉద్యోగాలకోసం వచ్చిన యువతీ, యువకులకు కనిగిరి ఆర్డీఓ జాన్ ఇర్వన్ పలు సూచనలుఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ తోపాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు

# కార్పొరేషన్ చైర్మన్ లను కలిసిన తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్ర నాథ్ చౌదరి



పోలవరం సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి .నర్సాపురం మండలం అప్పలరాజు గూడెం టిడిపి సీనియర్ నాయకులు తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి మంగళగిరి క్యాంపు కార్యాలయంలో ఏపీ ట్రైకార్ చైర్మన్ గా ఎన్నికైన బోరగం శ్రీనివాస్ నీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ చైర్మన్ రవి నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టపడిన వారికి ఎప్పుడు గుర్తింపు అనేది ఉంటుందని ఆయన అన్నారు అలాగే సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిపి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన కొనియాడారు. తెలుగుదేశం పార్టీ లో కష్టపడిన వారికి ఎప్పుడు ఫలితం అనేది ఉంటుందని ఆయన అన్నారు. పార్టీ తల్లి లాంటిదని సామాజిక న్యాయం జరిగిందని ఆయన అన్నారు. నామినేటెడ్ పదవులు కూటమి నాయకులకి సామాజిక న్యాయంతో ఈ పదవులనేవి ఇచ్చారని ఆయన అన్నారు. ఇటీవలే వచ్చినటువంటి వరదల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మానేసి అహర్నిశలు కష్టపడి పని చేశారని ఆయన కొనియాడారు పార్టీనీ నమ్ముకుని ఉన్నటువంటి ప్రతి ఒక్క కార్యకర్తకు అలాగే పార్టీ కోసం కష్టపడినటువంటి వారికి ముందుగా అవకాశం ఇచ్చారని ఆయన అన్నారు. పార్టీ కోసం ఎవరైతే ప్రాణత్యాగాలు చేశారో వాళ్ళందరూ కూడా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టిలో ఉన్నారని ఆయన అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని ఆయన అన్నారు. ఐటీ శాఖలో నారా లోకేష్ అధ్యక్షతన ఎన్నో కంపెనీలు వస్తున్నాయని ఆయన కొనియాడారు. మౌలిక సదుపాయాల కల్పనతో పెద్దపెద్ద కంపెనీలు పెట్టుబడులు తీసుకొచ్చారని తెలియపరిచారు. అలాగే రానున్న రోజుల్లో తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్ర నాథ్ చౌదరి మంత్రి నారా లోకేష్ అడుగుజాడల్లో నడుస్తూ తనదైన రీతిలో ప్రజలకు సేవ చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ నేనున్నానంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నటువంటి సురేంద్రనాథ్ చౌదరికి మంచి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా గ్రామస్తులు నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.



# ఫైర్ ఆఫీసర్ ను కలిసిన జర్నలిస్టులు



కనిగిరిసెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : కనిగిరి అగ్నిమాపక శాఖ అధికారి బంగారు బాబును కనిగిరి పెన్నాతీరం అర్సీఇంచార్జి ఎం. ఏడుకొండలు,పల్నాటిసాక్షి అర్సీఇంచార్జి ఏ.మనోహర్ శుక్రవారం మర్యాదపూర్వకముగా కలిశారు.ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో పలు రకాల అగ్నిప్రమాదాలు తరుసుగా జరుగుతున్నాయని వాటిని నివారించాలని జర్నీస్టులు ఫైర్ ఆఫీసర్ ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండ తనవంతు కృషిచేస్తానని హామీఇచ్చారు. అంతే కాకుండ గ్రామాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహనాకార్యక్రమాలు చెప్పడతామని తెలిపారు

# ట్రైబల్ మినిస్టర్ గుమ్మడి సంధ్యారాణిని కలిసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసేన నాయకులు



జీలుగుమిల్లి సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా నేడు ఆంధ్రప్రదేశ్ సచివాలయం నందు ట్రైబల్ మినిస్టర్ గుమ్మడి సంధ్యారాణి ని పోలవరం శాసనసభ్యులు శ్రీచిర్రి బాలరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కారాటం సాయి జిల్లా కార్యదర్శి గద్దమణుగు రవికుమార్ , తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామ్ మూర్తి మంత్రివర్యులు వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది... పోలవరం నియోజవర్గంలోని ఐటీడీఏ కార్యాలయం కి నూతన పిఓని నియమించాలని కోరడం జరిగింది.. ఐటీడీఏ కి అదనపు ఫండ్స్ కావాలని మినిస్టర్ గారిని కోరడం జరిగింది. దీనికి మినిస్టర్ సానుకూలంగా స్పందించారు. డీఎస్సీ కోచింగ్ సెంటర్లను నియమించాలని , మరియు ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కొరకు దృష్టి సారించాలని మంత్రివర్యులను కోరడం జరిగింది..ఏజెన్సీ లో గిరిజన నిరుద్యోగులు చాలా మంది ఉన్నారు వారి కోసం లో ఉపాధి కల్పించేలా ప్రణాళికను సిద్ధం చేయాలని కోరడం జరిగింది. ఏజెన్సీలో ప్రత్యేక డీఎస్సీ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని తీసుకువెళ్లాలని ట్రైబల్ మినిస్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది..

# చొప్పదండి పాక్స్ ను సందర్శించిన తమిళనాడు డిసిసిబి,ఆర్ సి ఎస్ సిబ్బంది



చొప్పదండిసెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ని తమిళనాడు డి సి సి బి బ్యాంకు బృందం మరియు ఆర్ సి ఎస్ సిబ్బంది,ఆర్ సి ఎస్ సిబ్బంది సెక్రటరీలు 40 మంది సీటి ఐ ట్రైనింగ్ లో భాగంగా శ్రీ విజయ్ శంకర్, ఫాకల్టీ , సీటి ఐ -టి ఎస్ సి ఏ బి, మిస్ . స్వాతి, డీజీమ్ /ఎఫ్ ఎమ్ , బర్డ్ - మంగళూరు వారు క్షేత్రస్థాయి సందర్శన చేయడం జరిగింది.వీరికి పాక్స్ డెవలప్మెంట్ సెల్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ సంఘం అభివృద్ధి గురించి, సంఘం పొందిన అవార్డులు ఎన్సీడీసీ నాఫస్కోబ్ , రైతులకు ఇస్తున్న రుణాలు మరియు ఎరువులు పురుగు మందులు గోదాముల గురించి వివరించారు. సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి వారందరికీ స్వాగతం పలికి సంఘం ద్వారా రైతులకు చేస్తున్న పలు సేవలు గురించి తెలుపుతూ....కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు మాకు ఆర్థికంగా సహాయం చేసి రైతులకు సకాలంలో పంట రుణాలు మరియు దీర్ఘకాలిక రుణాలు రైతులకు అందే విధంగా తోడ్పడుతుందన్నారు. మరియు ఇఫ్కో కంపెనీ రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేస్తున్నారని తద్వారా రైతులకు సకాలంలో ఎరువుల కొరత లేకుండా గోదాముల్లో నిలువ చేస్తున్నామని తెలిపారు. మరియు ఇఫ్కో కంపెనీ సంఘానికి ఉచితంగా డ్రోన్ అందించిందని తద్వారా రైతులు వారి పంట పొలాలకు డ్రోన్ ద్వారా పిచికారి చేస్తున్నారని కూలీల కొరతను అధిగమిస్తున్నారని తెలిపారు. పంట రుణం పొందిన ప్రతి రైతుకు పంట పెట్టుబడి కింద అదనంగా ఒక ఎకరాకు 20వేల రూపాయల చొప్పున రుణ సదుపాయం అందిస్తున్నామని సొసైటీ సభ్యుడు చనిపోతే 15000 దహన సంస్కారాల నిమిత్తం అందజేస్తున్నామని, సొసైటీ సిబ్బందికి, రైతులకు ఇన్సూరెన్స్ సొసైటీ తరపున చేయించామని తెలిపారు. సంఘ సెక్రటరీ కళ్లెం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ....సొసైటీ పాలకవర్గం సహకారంతో, సొసైటీ సిబ్బంది అంకితభావంతో పని చేయడం ద్వారానే సంఘానికి దేశవ్యాప్త గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో,ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్,డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డి,సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ధార్మిక సదస్సు కు పసుపులేటి శంకర్ కు ఆహ్వానం



నందలూరు,సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : అన్నమయ్య జిల్లా రాయచోటి లో జిల్లా స్థాయిలో 28 వ తేది శనివారం జరిగే సనాతనం భారతీయ దేవాలయాల పరిరక్షణ సదస్సుకు ప్రధాన వక్తగా రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ ను ఆహ్వానిస్తూ అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సి. విశ్వనాథ్ ఆహ్వానం పంపారు. ఈ సందర్భంగా పసుపులేటి శంకర్ మాట్లాడుతూ రాయచోటి లోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయములో ఉదయము 10 గంటలనుండి సదస్సు జరుగుతుందన్నారు. సదస్సులో అన్నమయ్య జిల్లా లోని అన్ని దేవాలయాల పాలకవర్గ చైర్మన్లు,పూజరులు, సిబ్బంది, ధార్మిక భావాలు కల వ్యక్తులు పాల్గొంటారని తెలిపారు.

# హోం మినిస్టర్ అనిత ను కలిసిన ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు జనసేన నాయకులు



జీలుగుమిల్లిసెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నందు హోమ్ మినిస్టర్ వంగళపూడి అనిత ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి గద్దమనుగు రవి కుమార్ తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీ రామ్ మూర్తి మినిస్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కొయ్యలగూడెం మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నూతన నిర్మాణానికి కృషి చెయ్యాలని వినతిపత్రం అందించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ సరిహద్దుల్లో మాధక ద్రవ్యాలు నియంత్రించాలని హోమ్ మినిస్టర్ కి తెలియజేశారు. ప్రభుత్వ బాలికల స్కూల్ నందు ఉపాధ్యాయులు మరియు వర్కర్స్ స్త్రీలే ఉండాలని మంత్రివర్యులకు తెలియజేయడం జరిగింది.



# డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డి జే ఎఫ్) జిల్లా కార్యదర్శి గా పోతుల జాన్ నియామకం...



రామగుండం సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : . డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపెల్లి జిల్లా (డిజెఎఫ్) కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి డి జె ఎఫ్ జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ డీజేఎఫ్ యూనియన్ పెద్దపెల్లి జిల్లాలో బలోపేతం చేయాలని అక్రిడేషన్ తో సంబంధం లేకుండా అందరూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ,బస్సు సౌకర్యం, జర్నలిస్ట్ పిల్లలకి ఉచిత చదువు కల్పించాలని, అలాగే జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించాలని తెలిపారు. అదేవిధంగా శుక్రవారం పెద్దపెల్లి జిల్లా డిజేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మామిడిపల్లి శ్రీనివాస్ జిల్లా కార్యదర్శిగా పోతుల జానయ్య( జాన్), రామగుండం మండల అధ్యక్షులుగా మామిడి స్వామి లను నియమించడం జరిగింది.ఈ సంధర్భంగా పోతుల జాన్ మాట్లాడుతూ నాకు బాధ్యతలు అప్పగించినందుకు బిజెపి క ఎల్లవేళలా నా సహకారం అందిస్తానని అలాగే, నియామకానికి సహకరించిన జాతీయ వ్యవస్థాపక, అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్ ,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కల్లపల్లి కుమార్, పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన ప్రసాద్ లకు తోటి జర్నలిస్ట్ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.



# గొల్లపల్లెలో నాలుగు ఇండ్లలో చోరీ

## మహిళ కేకలు వేయడంతో దుండగులు పరారీ





నందలూరుసెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : మండలంలోని నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లిలో గురువారం రాత్రి దొంగలు పడి మూడు ఇళ్లల్లో తలుపులు బీరువాలను పగలగొట్టి ఒక ఇంట్లో మాత్రమే నగదు, బంగారు కమ్మలు దోచుకెళ్లారు. నాలుగో ఇంటిలో దొంగతనానికి ప్రయత్నించడంతో ఇంటిలో ఉన్న మహిళ, ఆమె కుమారుడు కేకలు వేయడంతో అక్కడి నుంచి పరారైన సంఘటన జరిగింది. వివరాల్లోకెళ్తే గురువారం అర్ధరాత్రి గొల్లపల్లి గ్రామంలో గోపినేని కొండయ్య తిరుపతిలో నివాసము ఉండడంతో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంటి తలుపులు, బీరువా తలుపులను పగలగొట్టి అక్కడ ఏమి చిక్కకపోవడంతో అదే గ్రామంలో గొబ్బిళ్ళ మల్లికార్జున హైదరాబాదులో నివాసం ఉండడంతో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో అతని ఇంటి తలుపులను, బీరువాను పగలగొట్టి వెండి వస్తువులు ఉన్నప్పటికీ వాటిని వదిలిపెట్టి 5 వేల రూపాయలు నగదు, ఒక జత చెవి కమ్మలను దోచుకున్నారు. అలాగే గోసి ప్రసాద్ అరవ పల్లెలో నివాస ఉండడంతో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ఇంటి తలుపులను పగలగొట్టి చోరీకి ప్రయత్నించినప్పటికీ అక్కడ ఎటువంటి సామాన్లు లేకపోవడంతో ఎటువంటి వస్తువులు చోరి కి గురి కాలేదు. చివరకు ఆనంది రమాదేవి ఇంటి తలుపులను పగలగొట్టేందుకు ప్రయత్నించగా ఆమె, ఆమె కుమారుడు ఇంట్లోనే ఉండడంతో వారు కేకలు వేసి, బంధువులకు ఫోన్ చేయడంతో బంధువులు అక్కడికి చేరుకోవడంతో దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో రాజంపేట రూరల్ సీఐ బి.వి రమణ, ఎస్సై వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్ర నిపుణులు రప్పించి వివరాల సేకరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయట్లేదు..



నల్లగొండ: జిల్లా మంత్రులు తమ సొంత పనులకే ప్రాధాన్యం ఇస్తున్నారని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శించారు. హైదరాబాద్, నల్లగొండ తిరుగుతున్నారు తప్ప.. సమస్యలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఇవాళ(శుక్రవారం) మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ... మిషన్ భగీరథపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని అన్నారు. కేసీఆర్.. నల్గొండ ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమి కొట్టారని అన్నారు. నెల్లికల్ లిఫ్ట్‌పై ప్రజలకు కోమటిరెడ్డి స్పష్టత ఇవ్వాలని అన్నారు. అమృత్ స్కాంపై మాజీ మంత్రి కేటీఆర్ పూర్తి ఆధారాలతోనే మాట్లాడారని చెప్పారు. రేవంత్ రెడ్డి దగ్గర కాంట్రాక్టుల కోసమే.. కోమటిరెడ్డి కేటీఆర్‌పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరే ఎమ్మెల్యేలు ఎవరూ లేరని అన్నారు. రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులు చూసి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారా? అని ప్రశ్నించారు. జైల్లో వేస్తే.. కాళేశ్వరం ఇంజినీర్లు మిగలరని రేవంత్ అనడం ప్రభుత్వ ఉద్యోగులను అవమానపరచడమేనని అన్నారు. కాళేశ్వరం లేకపోతే మల్లన్న సాగర్ ఎక్కడిది? అని నోముల భగత్ ప్రశ్నించారు.

శ్రీశైలం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి: బీరం హర్షవర్ధన్ రెడ్డి

హైదరాబాద్: శ్రీశైలం నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి విమర్శలు చేశారు. శ్రీశైలం నిర్వాసితులకు బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందని ఎన్నికలప్పుడు రేవంత్ రెడ్డి అన్నారని గుర్తుచేశారు. శ్రీశైలం నిర్వాసితుల్లో 78 మందికి కేసీఆర్ ప్రభుత్వం లష్కర్లుగా శాశ్వత ఉద్యోగాలు ఇచ్చిందని వివరించారు. తెలంగాణ భవన్‌లో ఇవాళ(శుక్రవారం) మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... పాలమూరు జిల్లాకు మంత్రులు గాలి మోటార్లలో వచ్చి గాలి మాటలు చెప్పి వెళ్లారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆస్పత్రులు అధ్వాన్నంగా మారాయని బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆరోపించారు.

6 గ్యారంటీలను అమలు చేయాలి: జాజుల సురేందర్

6 గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేయడం తప్ప రేవంత్ రెడ్డి సాధించిందేమీ లేదని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ హామీలపై ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల బిల్లులు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రుణమాఫీ కాక అన్నదాతలు అవస్థలు పడుతున్నారని చెప్పారు. సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలని జాజుల సురేందర్ డిమాండ్ చేశారు.

# రూ. 73 వేల కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక

## పిల్లల చదువులకు పునాదులు అంగన్వాడీ కేంద్రాలు - బంజారా బజరంగీ భేరి



టీ నర్సాపురం సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి నరసాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో బంజారా బజరంగీ భేరి ఆధ్వర్యంలో రేచర్ల గ్రామ అంగన్వాడీ సెంటర్ నందు విద్యార్థులకు పలకలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా చింతలపూడి మండల సంఘ నాయకులు భూక్యా శివ నాయక్ మాట్లాడుతూ అమ్మ ఒడి నుండి చదువుల బడికి వెళ్లే పసి పిల్లలకు ఆటలు,పాటల ద్వారా పునాదులు వేసి విద్యాభ్యాసంకు బీజాలు అంగన్వాడీలోనే పడతాయని అన్నారు. గ్రామ కమిటీ కోశాధికారి కునుసోత్ వెంకన్న బాబు నాయక్ మాట్లాడుతూ బడి అంటే భయం పోయి చదువుల పట్ల ఇష్టం కలిగేలా అంగన్వాడీ కేంద్రాలు పిల్లలను విద్యా మార్గంలో ప్రయాణించేలా చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, హెల్పర్ మరియు సంఘ నాయకులు లకావత్ శివ నాయక్, జరభల చలం నాయక్, భూక్యా రమేష్ నాయక్, లకావత్ రామచంద్రరావు మొదలగువారు పాలుగొన్నారు.

## మూడుతరాల ఉద్యమశీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ....

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్....



రామగుండం సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మూడుతరాల ఉద్యమశీలని, తెలంగాణ ప్రజల హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారని, ఆయన చూపించిన మార్గం ఇప్పటికీ స్ఫూర్తిదాయకమని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శుక్రవారం ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ చేసిన ఎనలేని సేవలను కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, సాయుధ పోరాటం నుంచి రాజకీయ పోరాటం వరకు తన త్యాగస్ఫూర్తిని చాటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన పట్టుదల, విశ్వాసం, తపన తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనే లక్ష్యంగా సమాజంలోని ప్రతి వర్గానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఆయన చూపిన మార్గం, విలువలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని కోరారు. ఆయన ఆశయాల కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చందనగిరి ప్రమీల, చీమల ఆనంద్, చందనగిరి శివ, ఆత్రం హరీష్, ఉట్నూరి మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు కీలకం:



గతంలో ఎప్పుడూ లేనివిధంగా విజయవాడ అర్బన్‌తో పాటు పరిసర ప్రాంతంలో ముంపు నష్టం వాటిల్లిందని.. బాధితులను కష్టాల నుంచి గట్టెక్కించేందుకు వీలుగా వారికి బ్యాంకింగ్ సేవల ద్వారా ఆర్థిక చేయూతనివ్వాల్సి ఉందన్నారు. ఇప్పటికే బ్యాంకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా రీషెడ్యూలింగ్, కొత్త మూలధన రుణాల మంజూరు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతోందని.. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ప్రకృతి విపత్తు ప్రభావిత జిల్లాలో ఆర్‌బీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాకింగ్ సేవలు అందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

## దయుంచి సాయం చేయండి, మీకు కూడా ఇంట్లో సమస్యలు ఉంటాయి అందులో ఇదొకటి



నార్పల సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : గ్రామం అంబేద్కర్ కాలనీ చెందినటువంటి బరుగొడ్ల కుల్లాయమ్మకు గత 8 సంవత్సరాల నుండి రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్నారు తన భర్త నల్లప్ప అనేక ప్రయత్నాలు చేసి తన భార్యను కాపాడుకునేకి తన దగ్గర ఉన్నది ఖర్చు పెట్టుకుని ఇప్పుడు దిక్కు తెలియని పరిస్థితుల్లో ఉన్నాడు అతనికి కొడుకులు గాని ఎవరు లేరు దాతలంతా తన తల్లిగా భావించి ఆర్థిక సహాయం చేయగలరని కోరుకుంటూ గొడ్ల నల్లప్ప అకౌంట్ నెంబర్ 91046818380. ఆంధ్ర బ్యాంక్. సెల్ నెంబర్7799378802. వీళ్లు ఎవరో తెలియదు కానీ జనం న్యూస్ విలేకరి తరపున 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేయగలుగుతానని జనం న్యూస్ రిపోర్టర్ షేక్ దాదావలి తరపున 2000 రూపాయలు చూఆర్థికంగా సహాయం అందిస్తానని నాలాగే అందరూ మంచి మనసుతో ఆదరిస్తారని నేను కోరుకుంటున్నాను

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు హాజరైన మంత్రి



సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వేడుకలకు రవీంద్రభారతి లో పోరాట యోధుడు పదవులను తృణప్రాయంగా వదిలేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి నివాళులు పుట్టడం మరణం కి మధ్య ఏ లక్ష్యం కోసం ఆశయం కోసం పని చేసారో అదే ముఖ్యం జనం కోసం పుట్టి జనం కోసం మరణిస్తే జన నాయకుడు అవుతారు నిజాం కి వ్యతిరేకంగా పోరాటాలు చేశారు, ప్రత్యేక రాష్ట్రం కోసం అన్నగారిని వర్గాల హక్కుల కోసం జీవితాన్ని ధారపోశారు కొండా లక్ష్మణ్ బాపూజీ, పోలీసు కేసులు జైలు ,పదవులు త్యాగం చేసి తెలంగాణా కోసం పోరాడిన వ్యక్తి. తెలంగాణ నిజమైన బాపూజీ కొండా లక్ష్మణ్ బాపూజీ.. దేశం కోసం మహనీయులు గాంధీజీ.. గాంధీజీ సిద్ధాంతాలు మార్గం గా ఎంచుకొని పోరాడారు.. ఎమ్మెల్యే, మంత్రి ,డిప్యూటీ స్పీకర్ గా ఎన్నో పదవులు చేశారు...అణగారిన వర్గాల గొంతుక బడుగు బలహీనవర్గాల కోసం పోరాడిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ.. వారి జయంతి అధికారికంగా నిర్వహించుకుంటున్నం భవిష్యత్తులో కూడా ఇదే రకంగా ప్రముఖుల జయంతి వేడుకలను నిర్వహించుకుందాం

-ప్రాధాన్య రంగానికి రూ. 27 వేల కోట్ల రుణ ప్రతిపాదనలు.

-బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషిచేయాలి.

-బ్యాంకర్లు ముంపు ప్రభావిత ప్రజలకు అవసరమైన సేవలు అందించాలి.

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : ప్రజల సంక్షేమం, ఆర్థిక ప్రగతి లక్ష్యంగా ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమని.. వార్షిక రుణ ప్రణాళిక (ఏసీపీ) కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకునేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన బ్యాంకర్లను కోరారు. శుక్రవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టర్ సృజన అధ్యక్షతన 9వ జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశాలు జరిగాయి. సమావేశంలో తొలుత కలెక్టర్ సృజన.. ఎల్‌డీవో పీఎం పూర్ణిమ, సమావేశ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, ఎల్‌డీఎం కె.ప్రియాంకతో కలిసి 2024-25 ఆర్థిక సంవత్సర బ్యాంకింగ్ వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక కింద వ్యవసాయ రంగానికి రూ. 13,400 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 11,300 కోట్లు రుణ లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. మొత్తం ప్రాధాన్యరంగానికి రూ. 27 వేల కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ. 46 వేల కోట్ల మేర లక్ష్యాలను రుణ ప్రణాళికలో పొందుపరిచినట్లు వివరించారు. ఇతర ప్రాధాన్య రంగానికి రూ. 2,300 కోట్ల రుణాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సర రుణ ప్రణాళిక లక్ష్యాల్లో ఈ ఏడాది జూన్ 30వ తేదీ వరకు పురోగతిని చూస్తే ప్రాధాన్య రంగంలో 37.81 శాతం, ప్రాధాన్యేతర రంగంలో 50.47 శాతం, మొత్తం వార్షిక రుణ ప్రణాళికలో 45.79 శాతం మేర లక్ష్యాలను చేరుకున్నట్లు వివరించారు. పూర్తిస్థాయిలో రుణ లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకర్లు, జిల్లా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు దిశగా ప్రోత్సహించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రధానమంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం (పీఎంఈజీపీ), స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిధి, ఆర్థిక అక్షరాస్యత, ఏపీటిడ్కో-పీఎంఏవై (యూ) తదితరాలపైనా సమావేశంలో చర్చించారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు 28వ డివిజన్ విద్య నగర్ లో గడపగడప తిరుగుతూ, ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సతీమణి మనల్ని ఠాగూర్....

రామగుండం సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : 28 డివిజన్ విద్య నగర్ లో మహిళలతో కలిసి గల్లి గల్లి తిరిగినా మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ మాట్లాడుతూ. మక్కాన్సింగ్ సేవాసమితి ద్వారా ఏర్పాటు చేయబోతున్నటువంటి కుట్టుమిషన్ సెంటర్ల గురించి మహిళలతో చర్చించడం జరిగింది. అదేవిధంగా స్థానికులకు ఉద్యోగం కల్పించడమే లక్ష్యంగా, మక్కా సింగ్ రాజ్ ఠాగూర్ 1ఐ800 పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, నిరంతరం రామగుండం అభివృద్ధి కోసం కొట్లాడే నాయకుడు మన మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ అని తెలియజేయడం జరిగింది, అదేవిధంగా మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మక్కాన్సింగ్ సేవా సమితి ఎప్పుడు ఎల్లవేళలా మహిళకు తోడు ఉంటాడని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఉన్నారు.

## టిడిపి బలోపేతానికి కృషి చేయాలి

### మేడా విజయ శేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సిద్ధవటం మండల టిడిపి నాయకులు



నందలూరు, సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : మండలంలోని చెన్నయ్య గారి పల్లి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి స్వగృహం నందు సిద్ధవటం మండలం నకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శుక్రవారం నాడు మర్యాద పూర్వంగా కలిసి పూలమాలలు,శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీని బలపరిచే విధంగా రాజకీయ విషయాలు చర్చించడం జరిగినది. రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల మాజీ ఎంపీపీ గజ్జల నరసింహారెడ్డి, సిద్ధవటం మండల మాజీ కన్వీనర్ సుబ్బారెడ్డి, మాచుపల్లి సర్పంచ్ భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ముని రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిజెఎఫ్ జిల్లా సభ్యుల నియామకం....



రామగుండం సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో డిజేఎఫ్ జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షుడు మోట పలుకుల వెంకట్ సూచనల మేరకు, డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ విస్తరణ కార్యక్రమంలో భాగంగా పలువురు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అని డిజేఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపెల్లి కుమార్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాతూరి రాజేశం, మామిడిపల్లి శ్రీనివాస్, కార్యదర్శులుగా పోతుల జాన్, కల్లెపల్లి సతీష్, రామగుండం మండల అధ్యక్షుడు గా మామిడి స్వామి లను నియమించినట్టుగా, డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు కన్నూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలం.... చదువుకున్నాం... మెడికల్ కాలేజీలో ఉద్యోగం ఇప్పించండి కలెక్టర్ ను కలిసిన అనాధ బాలికలు శివాని, శిల్పాని....



రామగుండం సెప్టెంబర్ 27 (జనం రిపోర్టర్) : గత ఐదేళ్ల క్రితం ఉన్న తల్లి కూడా చనిపోగా అనాధలుగా మారిన అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ధర్మారం శివాని శిల్పాని కవల బాలికలు. అప్పుడు దినపత్రికలో వీరి కథనం ప్రచురితం కాగా ఆ వార్తకు స్పందించిన అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వారిని ఆదుకోవాలని, కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేశారు. అప్పుడు వెంటనే పెద్దపల్లి ఆర్డీవో శివాని, శిల్పానీ ల చెంతకు వచ్చి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, మిమ్మల్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే అప్పుడున్న రామగుండం ఎమ్మెల్యే, రాజకీయ నాయకులు కూడా వారిని అన్ని విధాల ఆదుకుంటామని, అండగా ఉంటామని అన్నారు. కానీ అప్పటినుండి ఎవరు కూడా పట్టించుకోలేదు గత ఐదేళ్లుగా సామాజిక కార్యకర్త నిమ్మరాజుల రవి అక్కున చేర్చుకొని ,వారి సంరక్షణలోనే వరంగల్ శ్రేయ ఒకేషనల్ కాలేజీ సహకారంలో ఉచిత విద్యను అందించగా, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో అప్రెన్షిప్ పూర్తి చేశారు. వైద్య కోర్సులో నర్సింగ్ పూర్తి చేసి ట్రైనింగ్ కూడా ముగించుకొని అన్ని చోట్లా ఉద్యోగం కోసం తిరుగుతున్నామని, అప్పుడు ఇచ్చిన హామీ మేరకు మెడికల్ కాలేజ్ లేదా ప్రభుత్వ ఆస్పత్రిలో ఉద్యోగ అవకాశం కలిపించాలని, నిమ్మరాజుల రవి తో కలిసి శివాని శిలని లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ని వేడుకున్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారన్నారు.

## ఏపీ మాజీ సీఎం జగన్ పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు..

ఖమ్మం: తిరుమలకు తాను వెళ్తానంటే బీజేపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారని ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. వైసీపీ అధినేతను బీజేపీ నేతలు ఎవ్వరూ అడ్డుకునే ప్రయత్నం చేయలేదని ఆయన అన్నారు. డిక్లరేషన్‌పై సంతకం పెట్టాల్సి వస్తుందనే జగన్ తమ పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు జగన్ చేసిన వ్యాఖ్యలకు రఘునందన్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

సంతకం పెట్టలేకే ఆరోపణలు..

ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ... "డిక్లరేషన్‌పై సంతకం పెట్టాల్సి వస్తుందనే తిరుమలకు జగన్ వెళ్లలేదు. బీజేపీ నేతలు ఆయణ్ని అడ్డుకోవడానికి చూశారనేది పచ్చి అబద్ధం. డిక్లరేషన్‌పై సంతకం పెట్టలేకే బీజేపీపై ఆయన బురదజల్లుతున్నారు. అన్యమతస్తులు దేవాలయాల్లోకి వెళితే డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలని రాజ్యాంగంలో ఉంది. మసీదులోకి వెళ్తే టోపీ, కర్చీఫ్ పెట్టుకుంటున్నారు. అలాగే హిందూ ఆలయాలకు వస్తే డిక్లరేషన్‌పై సంతకం పెట్టాలి. 5సార్లు తిరుమలకు వెళ్లి పట్టువస్త్రాలు సమర్పించినట్లు స్వయంగా జగనే చెప్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, లేనప్పుడు తిరుమలకు వైసీపీ అధినేత వెళ్లారు. ఆయన తిరుమలకు రావడంలో ఎలాంటి తప్పు లేదు. అయితే ఆలయ నిబంధనల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలి. దానిపై సంతకం పెట్టాలనే హిందూ సమాజం ఆయణ్ని అడిగింది. ఇది ఫ్యాన్ పార్టీ అధినేతకే కాదు.. అందరికీ వర్తిస్తుంది. ప్రతి రోజూ వేల మంది దళితులు తిరుమలకు వెళ్తున్నారు. ఇప్పటివరకూ తిరుమల వద్ద కులం పంచాయితీ లేదు. కానీ ప్రస్తుతం జగన్ ఆ ప్రస్తావన తెస్తున్నారు. డిక్లరేషన్‌పై సంతకం పెడితే పాస్టర్లతోనో లేక విదేశాల నుంచి వచ్చే ఫండ్స్‌కు ఇబ్బంది వస్తుందనో ఏమో ఆయన సంతకం పెట్టలేక తిరుమల పర్యటనపై వెనక్కి తగ్గారు.

మాజీ సీఎంని రానివ్వరా?

మాజీ ముఖ్యమంత్రిని తననే తిరుమలకు రానివ్వడం లేదని, ఇంక దళితుల పరిస్థితి ఏంటని జగన్ అంటున్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రిని తిరుమలకు రానియ్యారా?. ఎవరైనా రానివ్వం అని చెప్పారా?. హిందూ సంఘాలు అడిగింది కేవలం డిక్లరేషన్ మాత్రమే. తిరుమల లడ్డూ తయారీలో ఎలాంటి కల్తీ జరగలేదని, ప్రసాదం తయారీలో పాత విధానమే పాంటించామని జగన్ చెప్తున్నారు. మరి డిక్లరేషన్ అంశం కూడా అంతే కదా?. ఇది ఇప్పుడు కొత్తగా అడగటం లేదు.. ఇది కూడా పాత విధానమే. ఈ విషయాన్ని జగన్ గమనించాలి. అన్యమతస్తులు పవిత్ర తిరుమల ఆలయానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సిందే. కేవలం ఇక్కడే కాదు.. చాలా హిందూ ఆలయాల్లో ఈ విధానం ఉంది. దేశంలో చాలా ఆలయాల్లో డిక్లరేషన్ నిబంధన ఉంది. మీరు ఏపీ సీఎంగా ఉన్నప్పుడు కూడా ఈ విధానం ఉంది. బీజేపీనో, రఘునందన్ రావో దీన్ని తీసుకురాలేదు. శ్రీవారి లడ్డూ తయారీకి టెండర్లు ఏ విధంగా పిలుస్తారో.. అలాగే అన్యమతస్తులు తిరుమలకు వస్తే డిక్లరేషన్ ఇవ్వాలి. దీనిపై సంతకం పెట్టడం ఇష్టం లేకే తనను బీజేపీ నేతలు అడ్డుకునేందుకు ప్రయత్నించారని జగన్ చెప్తున్నారు. సంతకం పెడితే తన మతం వారికి కోపం వస్తుందనే భయంతోనే తిరుమల పర్యటన జగన్ రద్దు చేసుకున్నారు.

మాకు సంబంధం లేదు..

తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఐటీ దాడులు ఇప్పుడు కొత్తగా జరగడం లేదు.. ఎప్పట్నుంచో జరిగేవే. మేము ఐటీ దాడులతో పొంగులేటిని భయపెట్టి బీజేపీలోకి తీసుకోవాలని అనుకోవడం లేదు. అలా అనుకుంటే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలనే మా పార్టీలోకి తీసుకుంటాం. చట్టం ముందు అందరూ సమానమే. ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టని వాళ్ల మీద ఐటీ, ఈడీ దాడులు జరుగుతాయి. పొంగులేటి ఇంటి మీద జరిగిన దాడితో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదు. చట్టానికి ఏ పార్టీ అయినా ఒకటే. గతంలో పొంగులేటి కుమారుడి విషయంలోనూ విచారణ జరిగింది" అని అన్నారు.

## ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు పర్యాటక ప్రాంతాలను ఉచితంగా చూడొచ్చు: సీఎం



హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా పర్యాటక, చారిత్రక ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన తెలంగాణ దర్శిని కార్యక్రమానికి సంబంధించి జీవోను జారీ చేసినట్టు సీఎం తెలిపారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని సీఎం కోరారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళ్తామన్నారు. మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, మూసీ పరివాహకంలోని చారిత్రక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దనున్నట్టు సీఎం తెలిపారు.

### ఉస్మానియా ఆసుపత్రి గోషామహల్‌కు తరలిస్తాం..

గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు. పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసన మండలిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం శాసనమండలి కొనసాగుతున్న జూబ్లీహాల్‌ను పరిరక్షించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన జూబ్లీహాల్‌ను దత్తత తీసుకొని పరిరక్షించాలని సీఐఐకి ముఖ్యమంత్రి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌కు తరలించి ప్రస్తుత భవనాన్ని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం, సిటీ కాలేజ్ భవనం, పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆ విషయం చెప్పకపోతే వేంకటేశ్వరస్వామికి ద్రోహం చేసిన వ్యక్తిని అవుతా: చంద్రబాబు



విజయవాడ: మన రాష్ట్రంలో ఎన్నో పవిత్ర పుణ్యక్షేత్రాలు ఉన్నాయని, భవిష్యత్తులో ఏ దేవాలయంలో అపవిత్రత జరగకుండా చూస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. "ఇంట్లో పూజ చేసినా పవిత్రమైన భావంతో చేస్తాం. దేవుని దగ్గర చౌక నెయ్యితో ప్రసాదం చేశారు. చెప్పినా వినకపోతే ఎన్‌డీడీబీకి పంపించాం. తిరుమలకు పంపిన నెయ్యిలో యానిమల్ ఫ్యాట్ కూడా ఉందని వాళ్లు సర్టిఫై చేశారు. ఆ విషయం నేను చెప్పకపోతే వేంకటేశ్వరస్వామికి ద్రోహం చేసిన వ్యక్తిని అవుతాను. అందుకే ప్రజలకు చెప్పాను. భవిష్యత్తులో వేంకటేశ్వరస్వామి వద్ద కానీ, ఏ దేవాలయంలో కానీ.. అపచారాలు చేయకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. పవిత్రత, స్వచ్ఛత మనం కాపాడకుంటే అవే మనల్ని కాపాడుతాయి. నాకు బాగా నచ్చిన పుణ్యక్షేత్రాల్లో పుట్టపర్తి ఒకటి. పుట్టపర్తి సాయిబాబా కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వారా చేశారు. విజయవాడకు వరదలొస్తే ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇప్పటి వరకు రూ.425 కోట్లు వచ్చాయి. నా చరిత్రలో చాలా సంక్షోభాలు చూశాను కానీ, ఈసారి ప్రజలు స్ఫూర్తి, నమ్మకంతో ముందుకొచ్చారు" అని చంద్రబాబు అన్నారు.

# సర్కారు ఆస్పత్రుల్లో తీరు మారాలి

## అధికారులకు మంత్రి దామోదర ఆదేశాలు



హైదరాబాద్, : ప్రభుత్వ ఆస్పత్రుల్లో శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అధికారులను ఆదేశించారు. శానిటేషన్, సెక్యూరిటీ విషయంలో ఎయిమ్స్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అవలంబిస్తున్న విధానంపై అధ్యయనం చేయాలని, ఇందుకోసం నిపుణుల కమిటీని నియమించాలని ఆరోగ్య కార్యదర్శిని ఆదేశించారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, సెక్యూరిటీ విభాగాల పనితీరు, హెచ్ఆర్, జాబ్ చార్ట్‌లను క్షుణ్ణంగా పరిశీలించి, పది రోజుల్లో కమిటీ తనకు నివేదిక అందజేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్యాలయంలో మంత్రి దామోదర సమీక్ష నిర్వహించారు. డైట్, శానిటేషన్ సెక్యూరిటీ, పేషెంట్ కేర్ విభాగాల పనితీరు, సమస్యలపై చర్చించారు. ఆయా విభాగాల సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలని అన్నారు. ఆస్పత్రుల సూపరింటెండెంట్లతో పాటు, డీఎంఈ, డీహెచ్, వీవీపీ కమిషనర్లు.. తమ పరిధిలోని దవాఖానాల్లో పని చేస్తున్న వారి బయోమెట్రిక్ హాజరును పర్యవేక్షించాలని చెప్పారు. ఆస్పత్రుల లోపల ఇన్ పేషెంట్ వార్డ్స్, బయట ఔట్ పేషెంట్ ప్రాంతంలో రోగుల సంఖ్యకు తగినట్టుగా మరుగుదొడ్లు ఉండాలని మంత్రి సూచించారు.

# పండుగ అమ్మకాలు బాగుంటాయ్

## 1,10,000 తాత్కాలిక ఉద్యోగాలుఅమెజాన్ ఇండియా వైస్‌ప్రెసిడెంట్ అభినవ్ సింగ్




ఢిల్లీ: గతేడాది కంటే ప్రస్తుత పండుగల సీజన్‌లో దేశీయంగా విక్రయాలు బాగుంటాయని అమెజాన్ ఇండియా అంచనా వేస్తోంది. కొనుగోలుదార్ల సెంటిమెంటు ఆశావహంగా ఉండటమే దీనికి కారణమని అమెజాన్ ఇండియా వైస్‌ప్రెసిడెంట్ (కార్యకలాపాలు) అభినవ్ సింగ్ వివరించారు. వివిధ ఉత్పత్తులపై భారీ రాయితీలు ఇస్తూ, తమ అమ్మకాలను దెబ్బతీస్తోందన్న రిటైల్ వ్యాపారుల ఆరోపణలు సరికాదని పేర్కొన్నారు. విక్రయదార్లకు వేదికగా మాత్రమే అమెజాన్ ఉందని, ధరల నిర్ణయాన్ని తమ ప్లాట్‌ఫాంపై అమ్మకాలు జరుపుతున్న వ్యాపారులే తీసుకుంటారని స్పష్టం చేశారు. వివిధ అంశాలపై ఆయనేమన్నారంటే.. దీర్ఘకాల దృక్పథంతో కొనసాగుతున్నాం: భారీ అవకాశాలున్న భారత్‌లో, దీర్ఘకాల దృక్పథంతోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాం. 100 కోట్ల మందికి పైగా కొనుగోలుదారులుండి, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనున్న దేశంలో లక్షల మంది చిన్న వ్యాపారులు డిజిటల్ బాట పట్టేందుకు సాయం చేస్తున్నాం. ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాల సామర్థ్యం పెంచాం, భారీ నియామకాలు కూడా: పండుగల సమయంలో వచ్చే భారీ ఆర్డర్లను సాధ్యమైనంత త్వరగా డెలివరీ చేసేందుకు లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో పాటు ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలు - ఇతర మౌలిక వసతుల సామర్థ్యాన్ని మెరుగుపరచాం. కొనుగోలుదారులకు సమీపంలోనే విక్రేతలు ఉండేలా చూస్తున్నాం. హైదరాబాద్ సహా ఇతర ప్రధాన నగరాలన్నింటిలో కలిపి 1,10,000 మంది తాత్కాలిక ఉద్యోగులను నియమించాం. రైళ్లలో వేగంగా బట్వాడా: దేశంలో దూరప్రాంతాలకు కూడా సత్వరం డెలివరీ చేసేందుకు, రైల్వేలతో చేసుకున్న ఒప్పందం ఉపకరిస్తోంది. గత అయిదేళ్లలో రైళ్లలో మా పార్శిళ్ల రవాణా 15 రెట్లు పెరిగింది. పోటీ సంస్థల వల్ల వ్యూహాలు మార్చం: ఇతర ఇ-కామర్స్ సంస్థలు, క్విక్ కామర్స్ సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీ అనుసరించి మా వ్యూహాలు రూపొందించం. మా వినియోగదారులకు మెరుగైన కొనుగోలు అనుభవాన్ని అందించేందుకు మావైన వ్యూహాలు అమలు చేస్తున్నాం.

# సింహాద్రి అప్పన్న ను దర్శించుకున్న మంత్రి లోకేష్,



విశాఖపట్నం: సింహాచలం దేవస్థానంలో మంత్రి నారా లోకేష్ కు ఆలయ ఈవో, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కప్పస్థంబం ఆలింగనం అనంతరం బేడా మండపంలో ప్రదక్షణ చేసారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న లోకేష్ కు స్వామివారి చిత్ర పాఠాన్ని మరియు ప్రసాదాన్ని ఇఓ అందజేశారు.దర్శనం అనంతరం భక్తులతో మాట్లాడారు. లోకేష్ తొ పాటు టీడిపి అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు, ఎంపి భరత్, ఎంఎల్ఏ ఘన బాబు, గండి బాబ్జీ దర్శించుకున్నారు.

# ఆశా కార్యకర్తల గ్రీవెన్స్ నిర్వహణ



పార్వతీపురం,ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి ఆధ్వర్యంలో గురువారం జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. వైద్యారోగ్యశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఆశా గ్రీవెన్స్ సమావేశంలో పలువురి ఆశా కార్యకర్తలు వారి వినతులను తెలియజేసారు.అదేవిధంగా కొంత మంది ఆశాలు మాట్లాడుతూ వృత్తిరీత్యా కొన్ని సందర్భాల్లో ఎదుర్కుంటున్న సమస్యలను తెలియజేశారు. ఆశా కార్యకర్తల వినతులను లిఖిత పూర్వకంగా డిఎంహెచ్ఓ కు సమర్పించారు. గ్రీవెన్స్ ద్వారా అందజేసిన వినతుల్లో ప్రస్తావించిన అంశాలను పరిశీలించి తగు పరిష్కారం చూపిస్తామని డిఎంహెచ్ఓ అన్నారు. క్రమానుగతంగా ఆశా కార్యకర్తల గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు వృత్తి రీత్యా వారు నిర్వర్తించాల్సిన కార్యకలాపాలు వివరిస్తూ క్షేత్ర స్థాయిలో ప్రజల ఆరోగ్య సమస్యలను సకాలంలో తెలుసుకోవడంలో ఆశా పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, డిసిఎం విజయలత, డెమో యోగీశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ కు పెద పెంకి విద్యార్థుల విరాళం



పార్వతీపురం,: విజయవాడ వరద బాధితుల సహాయార్థం బలిజిపేట మండలం పెద పెంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విరాళాలు పోగు చేసి 20 వేల రూపాయలను జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ కు అందజేశారు. గురువారం పెద పెంకి పాఠశాల హెచ్ఎం ఎం భాస్కరరావు, బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం నేతృత్వంలో విద్యార్థులు 20 వేల నగదును జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వరద బాధితుల సహాయార్థం ఎంతో మంచి ఆలోచనతో విద్యార్థులు విరాళాలు సేకరించి ఇవ్వడం పట్ల జిల్లా కలెక్టర్ విద్యార్థులను, పాఠశాల హెచ్ఎం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి పగడాలమ్మ, ఏపీవో శంకరరావు, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ అవగాహన సదస్సు



విజయనగరం : జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి కే.విజయ కళ్యాణి విజయనగరం సబ్ జైలును సందర్శించి న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు వారి హక్కుల గురించి అవగాహన కల్పించారు. జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు జైలులో ఉన్న ముద్దాయిలకు సకాలంలో న్యాయసహాయము అందించడానికి జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ కౌన్సిల్ డి సీతారాం, అసిస్టెంట్ డిఫెన్స్ లీగల్ కౌన్సిల్ పి బి ఎస్ సాయి పవిత్ర పాల్గొన్నారు.

# గ్రామాలు, వార్డులను సందర్శించిన అధికార బృందాలు

## సమస్యలు తెలుసుకొని పరిష్కార చర్యలు

విజయనగరం : జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాల మేరకు గురువారం అన్ని మండలాలు, పట్టణాల్లో గ్రామ సందర్శన, వార్డు సందర్శన కార్యక్రమాన్ని అధికారుల బృందాల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల నోడల్ అధికారి నేతృత్వంలో మండలస్థాయి అధికారులంతా ఒక బృందంగా మండలంలోని ఒక గ్రామానికి వెళ్లి గ్రామంలోని వివిధ ప్రభుత్వ సంస్థల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆయా గ్రామంలోని ప్రజా సమస్యలు తెలుసుకొని స్థానికంగా పరిష్కరించదగిన వాటిని అక్కడే



పరిష్కారం చేసి జిల్లాస్థాయిలో పరిష్కరించదగిన సమస్యలను ఆయా శాఖల జిల్లా అధికారులకు నివేదించారు. జిల్లాలోని 27 మండలాలు, విజయనగరం నగరపాలక సంస్థ, మూడు మునిసిపాలిటీల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్య




పరిస్థితులు పరిశీలించడం, ఇళ్ల నిర్మాణ ప్రగతిని తెలుసుకోవడం, అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్యకేంద్రాల ద్వారా అందుతున్న సేవలను పరిశీలించడం, పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణ, మెనూ అమలు, విద్యార్థుల ప్రమాణాలు ఏవిధంగా వున్నాయనే అంశాలను పరిశీలించారు. గ్రామంలో రైతుసేవా కేంద్రాల పనితీరు, రేషన్‌షాపుల పనితీరును పరిశీలించారు. డెంకాడ మండలం గొలగాంలో జిల్లా ఉద్యాన అధికారి, మండల నోడల్ అధికారి ఏ.వి.ఎస్.వి.జమదగ్ని ఆధ్వర్యంలో గ్రామ సందర్శన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో తాగునీటి సమస్యలు వున్నట్టు గుర్తించారు. తాగునీటి పథకాల నిర్వహణ పంచాయతీలకు భారంగా వున్నందున వాటి మరమ్మత్తులను వెనువెంటనే చేపట్టలేకపోతున్నట్టు గుర్తించి నివేదించారు. నెల్లిమర్ల మండలం మొయిద విజయరాంపురంలో నోడల్ అధికారి, హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్ వి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో



గ్రామసందర్శన కార్యక్రమం నిర్వహించి గ్రామంలో అధికారులు పర్యటించారు. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలుతీరును తెలుసుకొని, వాటి అమలులో వున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేశారు. గుర్ల మండలం రౌతుపేటలో నోడల్ అధికారి పెంటోజీరావు ఆధ్వర్యంలో మండల అధికారుల బృందం గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటు, తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాల్సి వుందని నివేదించారు. గ్రామంలో వి.ఆర్.ఏ. పోస్టు ఖాళీగా వుందని భర్తీచేయాలని కోరారు. గజపతినగరం మండలం శాలిపేటలో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి రమేష్ నేతృత్వంలో నిర్వహించి గ్రామస్థుల సమస్యలు తెలుసుకున్నారు.

# కర్ణాటక సీఎంకు షాక్

-ముడా స్కాంలో సిద్దరామయ్య ప్రాసిక్యూషన్‌కు రాష్ట్ర హైకోర్టు ఓకే

-గవర్నర్ అనుమతిని సవాల్ చేస్తూ ముఖ్యమంత్రి వేసిన పిటిషన్ కొట్టివేత

-సిద్ధూ రాజీనామాకు బీజేపీ డిమాండ్

-నేడు కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం

-హైకోర్టు తీర్పుపై సుప్రీంలో సవాల్?

-నేడు కాంగ్రెస్ శాసనసభాపక్ష భేటీ



బెంగళూరు,: కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు హైకోర్టు షాక్ ఇచ్చింది. మైసూర్ పట్టణాభివృద్ధి సంస్థ(ముడా) ఇంటి స్థలాల కేటాయింపు కుంభకోణంలో సీఎంను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి ఇవ్వడాన్ని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. గవర్నర్ ఇచ్చిన అనుమతిని సవాల్ చేస్తూ సిద్దరామయ్య వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సిద్దరామయ్య భార్య పార్వతి అక్రమమార్గంలో ముడా నుంచి 14 ఇంటి స్థలాలు పొందారని, ఆమె నుంచి ముడా సేకరించిన భూమి కంటే వీటి విలువ ఎన్నో రెట్లు అధికమని సామాజిక కార్యకర్త టీజే అబ్రహం, ప్రదీప్‌కుమార్, స్నేహమయి కృష్ణ గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన గవర్నర్.. సీఎంను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతి ఇచ్చారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సీఎం సిద్దరామయ్య హైకోర్టులో వేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎం.నాగప్రసన్న నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం నెలరోజులపాటు విచారించి మంగళవారం తీర్పు ఇచ్చింది. సిద్దరామయ్య పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. సీఎం ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతించడం సమంజసమైనదని తీర్పులో స్పష్టం చేసింది. సీఎం కుటుంబసభ్యులు లబ్ధి పొందిన విషయం కావడంతో విచారణ జరగాలని న్యాయమూర్తి పేర్కొన్నారు. సీఎం సిద్దరామయ్యకు వ్యతిరేకంగా హైకోర్టులో తీర్పు రావడంతో కర్ణాటక రాజకీయాలలో కలకలం ఏర్పడింది. బెంగళూరు నగర పర్యటనలో ఉన్న సిద్దరామయ్య హుటాహుటిన అధికారిక నివాసం కావేరికి చేరుకున్నారు. ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, మంత్రులు ఎంబీ పాటిల్, శివరాజ్ తంగడిగ, కృష్ణబైరేగౌడ, బైరతి సురేశ్ తదితరులు కూడా హుటాహుటి కావేరికి చేరుకున్నారు. ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కావేరికి చేరుకుంటున్నారు. ఓ సదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళ్లిన శాసనసభ స్పీకర్ యూటీ ఖాదర్ కూడా బెంగళూరుకు బయల్దేరినట్లు సమాచారం. హైకోర్టు తీర్పు మేరకు సీఎం ప్రాసిక్యూషన్‌ను ఎదుర్కోవాల్సిన పరిస్థితి రావడంతో కాంగ్రెస్ అధిష్ఠానం స్పందించింది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామని సూర్జేవాలా భరోసా ఇచ్చారు. న్యాయపోరాటానికి సిద్ధం కావాలని సూచించారు. తద్వారా రాజీనామా చేయాల్సిన అవసరం లేదని అధిష్ఠానం పరోక్షంగా సందేశమిచ్చింది.

### నేడు హైకోర్టు లేదా సుప్రీంలో పిటిషన్..

సిద్దరామయ్య పిటిషన్‌ను హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం తిరస్కరించడంతో ఆయన హైకోర్టు ఉన్నత ధర్మాసనం లేదా సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. ఏకసభ్య ధర్మాసనం తీర్పు అనంతరం సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి, మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్‌తో ఫోన్‌లో చర్చించారు. ఈ తీర్పును సవాలు చేస్తూ సాధ్యమైనంత త్వరగా పిటిషన్ దాఖలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. సిద్దరామయ్య తరపున బుధవారం పిటిషన్ వేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కాగా, హైకోర్టు తీర్పు నేపథ్యంలో సీఎం అధికారిక నివాసం 'కావేరి' వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం రాజీనామా కోరుతూ మైసూరులో బీజేపీ కార్యకర్తలు ఆందోళనలు నిర్వహించారు.

తప్పు చేయలేదు: సిద్ధూ

ముడా ఇంటి స్థలాల విషయంలో తాను ఎటువంటి తప్పూ చేయలేదని సిద్దరామయ్య చెప్పారు. న్యాయవ్యవస్థపైనా, రాజ్యాంగంపైనా తనకు నమ్మకం ఉందని, న్యాయ పోరాటం చేస్తానని చెప్పారు. అంతిమ విజయం సత్యానిదేనన్నారు. సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే దురాలోచనతో కుట్ర పన్నారని, గవర్నర్ రాజకీయ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. బీజేపీవి ప్రతీకార రాజకీయాలని ఆరోపించారు. తాజా రాజకీయ పరిస్థితులపై బుధవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు.

# రెండు రాష్ట్రాల 'గట్టు'

గట్టు ప్రాజెక్టు నుంచి రాయచూరుకూ నీళ్లు

ప్రాజెక్టు సామర్థ్యం 15 టీఎంసీలకు పెంపు

కర్ణాటకలో 95వేలు.. తెలంగాణలో 33వేల ఎకరాలకు నీళ్లు

బదులుగా ఏప్రిల్, మే నెలల్లో

ఆల్మట్టి నుంచి జూరాలకు 15 టీఎంసీలు

రెండు రాష్ట్రాల మంత్రుల నిర్ణయం



మహబూబ్‌నగర్,: తెలంగాణ, కర్ణాటక మధ్య అంతర్రాష్ట్ర ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. రెండు రాష్ట్రాల్లో ఒకే పార్టీ ప్రభుత్వంలో ఉండటంతో ఈ మధ్య కాలంలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా తెలంగాణ, కర్ణాటకలో సాగు నీటి వసతి లేని గట్టు, రాయచూరు ప్రాంతాలకు నీళ్లు ఇవ్వొచ్చనే సంకల్పంతో ఇప్పటికే ఇరు రాష్ట్రాల మంత్రులు సమావేశమై సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా జూరాల రిజర్వాయర్ నుంచి 3.2 కిలోమీటర్ల మేర అప్రోచ్ కెనాల్ నిర్మించి మాల్‌దొడ్డి వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేస్తారు. ఇక్కడ నాలుగు పంపులతో, 14.5 కిలోమీటర్ల ప్రెషర్ మెయిన్స్(పైపు లైన్లు) ద్వారా 90 రోజుల పాటు జూరాల బ్యాక్ వాటర్‌ను గట్టు ప్రాజెక్టులోకి ఎత్తిపోస్తారు. ఇందుకోసం గట్టు ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాన్ని ప్రస్తుతమున్న 1.3 టీఎంసీల నుంచి 15 టీఎంసీలకు పెంచుతారు. అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా తెలంగాణలోని 33 వేల ఎకరాలు, కర్ణాటకలో 95 వేల ఎకరాల ఆయకట్టు మొత్తం కలిపి 1.28 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తారు. ఇందుకోసం 45.97 కిలో మీటర్ల మేర గ్రావిటీ కెనాళ్లను నిర్మిస్తారు. ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ.2 వేల కోట్లు అవుతుందని అంచనా వేస్తుండగా ఈ వ్యయాన్ని ఉమ్మడిగా భరించాలా.. లేక నిర్వహణ ఉమ్మడిగా చేయాలా.. అనే విషయాలపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో బుధవారం ఉత్తమ్ నేతృత్వంలో ముగ్గురు మంత్రుల బృందం గట్టు ప్రాజెక్టును సందర్శించనుండటం ప్రాధాన్యం సంతరించుకొంది.

### ప్రస్తుతం గట్టు సామర్థ్యం 1.3 టీఎంసీలే

నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి నీటిని లిఫ్ట్ చేయడానికి గత ప్రభుత్వ హయాంలో రూ.553 కోట్లతో 1.3 టీఎంసీల సామర్థ్యంతో గట్టు ప్రాజెక్టును ప్రారంభించారు. ప్రస్తుతం లిఫ్టు పనులు జరుగుతున్నాయి. అయితే కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచితే జూరాలకు వచ్చే నీటిపై ప్రభావం పడనుంది. దీంతో, అటు జూరాలకు ఇబ్బంది కాకుండా, గట్టు ప్రాజెక్టు కింద ఆయకట్టు దెబ్బతినకుండా ఈ అంతర్రాష్ట్ర ప్రాజెక్టును ప్రతిపాదించారు. ఇది పట్టాలెక్కితే.. కర్ణాటకకు ఎక్కువ ఆయకట్టు వస్తున్నందున ఎండాకాలమైన ఏప్రిల్, మే నెలల్లో కర్ణాటకలోని ఆల్మట్టి రిజర్వాయర్ నుంచి 15 టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయాల్సి ఉంటుంది.

# శ్రీరాముని జీవితం ఆదర్శంగా యువతరం ముందుకు సాగాలి

- శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారి పిలుపు

- సాధారణ మానవునిగా ఆదర్శాలతో జీవించిన ధర్మ స్వరూపమే శ్రీరాముడు

-రామాయణం ఆదికావ్యమే కాదు, వ్యక్తిత్వ వికాస గ్రంథం కూడా

-శ్రీ వాల్మీకి రామాయణ పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించిన శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు

-తెలుగు నాట పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందన

విజయనగరం,: శ్రీరామచంద్రుని పూజించటమంటే, ఆయన ఆదర్శాలను పాటించటమే అని భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు దిశానిర్దేశం చేశారు. భారతదేశ యువత శ్రీరాముని జీవితమే ఆదర్శంగా ముందుకు సాగి, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. విజయనగరం దగ్గరలో ఏర్పాటు చేసిన శ్రీమద్రామాయణ ప్రాంగణాన్ని ఆయన ప్రారంభించారు. రామాయణంలోని మానవీయ విలువలను భావితరాలకు అందించే సంకల్పంతో కృషి చేసిన శ్రీ నారాయణం నరసింహ మూర్తి గారి సంకల్పానికి ప్రతిరూపంగా ఈ కేంద్రం ఏర్పాటు చేసిన వారి కుమారులను ప్రత్యేకంగా అభినందించారు. వారికి సహకారం అందిస్తున్న జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి వారికి కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా రామాయణ మహాసదస్సును నిర్వహించటం ముదావహమన్న ఆయన, ఇక్కడ ఏర్పాటు చేసిన రామాయణ ఘట్టాలను యువతరం సందర్శించి, రామాయణం నుంచి స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు.ఓ సాధారణ మానవుడిగా ఆదర్శాలతో జీవించిన ధర్మ స్వరూపమే శ్రీరాముడు అన్న శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు, శ్రీమద్రామాయణం ఆదికావ్యమే కాక, భారతీయుల్ని ఓ సానుకూల మార్గంలో ముందు నడిపే వ్యక్తిత్వ వికాస గ్రంథం అని తెలిపారు. ప్రతి మానవుడు నేర్చుకోవలసిన అనేక సానుకూల అంశాలు శ్రీరాముని జీవితంలో కనిపిస్తాయన్న ఆయన, మానవ జీవితంలో ప్రతి బంధానికి, బంధుత్వానికి రాముడే ఆదర్శంగా కనిపిస్తాడని పేర్కొన్నారు. రాముని ధర్మ మార్గం కారణంగా యుగయుగాల తర్వాత కూడా ఆయన జ్ఞాపకాలు ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నాయన్న ఆయన, గుణవంతుడు...



వీర్యవంతుడు... ధర్మాత్ముడు... కృతజ్ఞతా భావం కలిగిన వాడు... సత్యాన్ని పలికేవాడు.... ధృడమైన సంకల్పం కలిగిన వాడు... చారిత్రము కలిగిన వాడు... అన్ని ప్రాణుల మంచి కోరేవాడు.... విద్యావంతుడు... సమర్థుడు... ఎన్నిసార్లు చూసినా ఇంకా చూడాల నిపించేంతటి సౌందర్యము కలిగిన వాడు... ధైర్యవంతుడు.... క్రోధాన్ని జయించిన వాడు.... తేజస్సు కలిగిన వాడు.... ఎదుటి వారిలో మంచిని చూసేవాడు.... అవసరమైనప్పుడు కోపాన్ని తెచ్చుకోగలిగిన వాడు అనే 16 గుణాలు రాముణ్ని ఉన్నతంగా నిలిపాయని పేర్కొన్నారు. ధర్మాన్ని ఆశ్రయించి, స్వార్థాన్ని వదలిపెట్టి, ధార్మికునిగా జీవితాన్ని గడిపిన పరిపూర్ణ మానవుడే శ్రీరాముడన్న శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు, ఈ ధార్మిక వర్తనే వాల్మీకిని ఆకర్షించిందని పేర్కొన్నారు. ఈ కారణంగానే దేశంలో ప్రతి ఊరూ శ్రీరాముని ఆలయాలు, భజన మందిరాలతో శోభిల్లుతున్నాయన్న ఆయన, ఒక వ్యక్తిగా, రాజుగా, తనయుడిగా, అన్నగా, భర్తగా... ఇలా ఎక్కడా కూడా ధర్మం తప్పకుండా మనిషి ఎలా జీవించాలో చూపిన వాడు శ్రీరామచంద్రుడు అని పేర్కొన్నారు.



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 11,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com